






నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

గురువారం 18, డిసెంబర్, 2025




# 3వ విడత ఎన్నికల్లో పట్టు సాధించిన
# సిపిఐ

లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 3వ విడత జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా లక్ష్మీదేవిపల్లి మండలంలో 31 గ్రామా పంచాయతీ లకు ఎన్నికలు జరిగాయి. హెూరా హెూరుగా జరిగిన ఈ ఎన్నికల్లో సిపిఐ పార్టీ పట్టు సాధించి 12 స్థానాల్లో విజయం సాధించి జెండా ఎగురవేసింది . ఇందులో 11 స్థానాల్లో భారీ మెజార్టీ దగ్గించుకోగా అ మండలంలోని అనిశెట్టిపల్లి సర్పంచ్ స్థానం ముందుగానే ఇనానిమస్ అయ్యింది. స్థానిక సంస్థలకు జరిగిన ఎన్నికలకు పార్టీ గుర్తులు లేకపోయినప్పటికీ సిపిఐ పార్టీ బలపరిచిన అభ్యర్థుల విజయం కోసం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషాలు విస్తృతంగా గ్రామా గ్రామాల్లో పర్యటించి ఎన్నికల బరిలో నిలిచినా అభ్యర్థులకు సహాయ సహకారాలు అందించారు.

2వ పేజీలో...

- లక్ష్మీదేవిపల్లి మండలంలో 12 పంచాయతీలు కైవసం
- విజయతీరాలు చేర్చిన కూనంనేని రాజకీయ చతురత
- ఫలించిన సాబీర్ పాషా పాచిక



## మూడవ విడత పంచాయతీ
## ఎన్నికలు ప్రశాంతం

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- మూడవ విడతలో 88.84 శాతం పోలింగ్ నమోదు
- మూడవ విడతలో 2,16,765 మంది తమ ఓటు హక్కు సద్వినియోగం
- తల్లాడ మండలం పినపాక జెడ్పీహెచ్ఎస్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని, కలెక్టరేట్‌లోని వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ ద్వారా పోలింగ్ సరళి తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, సూర్య బ్యూరో : జిల్లాలో మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మూడవ విడతలో భాగంగా ఏడు మండలాల పరిధిలో 168 గ్రామ పంచాయతీలకు, 1372 వార్డులకు నిర్వహించిన పోలింగ్ లో 88.84 శాతం మంది తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని అన్నారు.

2లో

## ప్రశాంతంగా ముగిసిన మూడో విడత
## గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్



- కొన్నసాగుతున్న ఓట్ల లెక్కింపు పక్రియ...
- సమస్యాత్మక గ్రామాలలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు
- పోలీస్ కమిషనర్ సునీల్ దత్

2లో

ఖమ్మం, సూర్య బ్యూరో : జిల్లాలో జరుగుతున్న మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. పెనుబల్లి మండలం చింతగూడెం, ఏరుగట్ల, లంకపల్లి, కల్లూరు మండలం ఎర్రబోయినపల్లి గ్రామ పంచాయతీ పోలింగ్ కేంద్రాలను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. ఎన్నికల బందోబస్తు ఏర్పాట్లను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. పోలింగ్ అనంతరం ఓట్ల లెక్కింపు పక్రియ ప్రశాంతంగా కొనసాగుతుందని పేర్కొన్నారు.



## కిష్టారం గ్రామ సర్పంచ్‌గా
## నరుకుళ్ళ రాజేశ్వరి ఘనవిజయం

### మండలంలోని భారీ మెజారిటీగా రికార్డ్
### గ్రామంలో వెల్లివిరిసిన ఆనందోత్సవాలు

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ : అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన తెలంగాణ మూడవ విడత పంచాయతీ ఎన్నికలలో కిష్టారం గ్రామ సర్పంచ్ గా నరుకుళ్ళ రాజేశ్వరి 1383 అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ప్రశాంత వాతావరణంలో జరిగిన ఎన్నికలలో గ్రామస్తులు పూర్తి అవగాహనతో రాజేశ్వరి ఎన్నికల గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించారు. రాజేశ్వరి సాధించిన ఓట్ల మెజారిటీ మండలంలోని ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశమైంది, గతంలో జరిగిన పంచాయితీ ఎన్నికల మెజారిటీలతో పోలిస్తే రాజేశ్వరిని వరించిన మెజారిటీ రికార్డు స్థాయి మెజారిటీగా రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రాజేశ్వరికి ప్రత్యర్థులుగా నిలబడిన అభ్యర్థులకు గౌరవప్రదమైన ఓట్లు రాకపోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యారు. కిష్టారం గ్రామ సర్పంచ్ రాజేశ్వరి గెలుపును పురస్కరించుకొని గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

2లో

# 3 వ విడత ఎన్నికల్లో పట్టు సాధించిన సిపిఐ


లోతువాగు సర్పంచ్ గా ఈసం కళ్యాణ


అనిశెట్టిపల్లి సర్పంచ్‌గా కొర్సా వీరబాబు ఏకగ్రీవం


హమాలీ కాలనీ సర్పంచ్‌గా గుగులోత్ ప్రేమేందర్


సీతారాంపురం సర్పంచ్‌గా గుగులోత్ జీబు విజయం..


అశోక్ నగర్ సర్పంచ్‌గా జర్పుల దేవి


చాతకొండ సర్పంచ్‌గా వజ్జా ఈశ్వరమ్మ


మైలారం సర్పంచ్‌గా తాటి లక్ష్మణ్


పూనుకుడు చెలక సర్పంచ్‌గా పడిగా రాంబాబు


లాలుతండా సర్పంచ్‌గా నూనావత్ హతిరాం


హేమచంద్రాపురం సర్పంచ్‌గా కంగల అంజలి


లక్ష్మీపురం సర్పంచ్‌గా బాడిష మౌనిక


బంగారు చెలక సర్పంచ్‌గా మలకం ఉమా మహేశ్వరి

మొదటి పేజీ తరువాయి

స్థానిక సంస్థల ఎన్నికల్లో చోటుచేసుకున్న చేసుకున్న అనేక వ్యూహాత్మక పరిణామాలతో సిపిఐ తన అభ్యర్థులను భరిలోకి దింపింది. దీంతో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు రాజకీయ చతురత అభ్యర్థులను విజయ తీరాలకు చేర్చింది. 3 దఫాలుగా జరిగిన ఎన్నికల్లో సిపిఐ పార్టీ అభ్యర్థులు అధిక సంఖ్యలో విజయం సాధించి కొత్తగూడెం నియోజక వర్గంలో ఆ పార్టీ కి మరింత బలం చేకూరినట్లు అయింది.

**సిపిఐ బలపరిచి గెలుపొందిన అభ్యర్థులు వీరే....**

లోతువాగు గ్రామపంచాయతీ సిపిఐ పార్టీ అభ్యర్థి ఈసం కళ్యాణి ఘనవిజయం సాధించారు. ఈ సందర్భంగా గెలిపించిన గ్రామ పంచాయతీ ప్రజలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. అనిశెట్టిపల్లి గ్రామపంచాయతీ సిపిఐ పార్టీ అభ్యర్థి కొర్సా వీరబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు . ఈ సందర్భంగా గెలిపించిన గ్రామ పంచాయతీ ప్రజలకు అయన కృతజ్ఞతలు తెలిపారు. హమాలీ కాలనీ గ్రామపంచాయతీ సిపిఐ పార్టీ అభ్యర్థి గుగులోత్ ప్రేమేందర్ ఘనవిజయం సాధించారు. ఈ సందర్భంగా గెలిపించిన గ్రామ పంచాయతీ ప్రజలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. సీతారాంపురం గ్రామపంచాయతీ సిపిఐ పార్టీ అభ్యర్థి గుగులోత్ జీబు ఘనవిజయం సాధించారు. ఈ సందర్భంగా గెలిపించిన గ్రామ పంచాయతీ ప్రజలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. అశోక్ నగర్ గ్రామపంచాయతీ సిపిఐ పార్టీ అభ్యర్థి జర్పుల దేవి ఘనవిజయం సాధించారు. ఈ సందర్భంగా గెలిపించిన గ్రామ పంచాయతీ ప్రజలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. చాతకొండ గ్రామపంచాయతీ సిపిఐ పార్టీ అభ్యర్థి వజ్జా ఈశ్వరమ్మ ఘనవిజయం సాధించారు. ఈ సందర్భంగా గెలిపించిన గ్రామ పంచాయతీ ప్రజలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. మైలారం గ్రామపంచాయతీ సిపిఐ పార్టీ అభ్యర్థి తాటి లక్ష్మణ్ ఘనవిజయం సాధించారు. ఈ సందర్భంగా గెలిపించిన గ్రామ పంచాయతీ ప్రజలకు అయన కృతజ్ఞతలు తెలిపారు. పూనుకుడు చెలక గ్రామపంచాయతీ సిపిఐ పార్టీ అభ్యర్థి పడిగా రాంబాబు ఘనవిజయం సాధించారు. ఈ సందర్భంగా గెలిపించిన గ్రామ పంచాయతీ ప్రజలకు అయన కృతజ్ఞతలు తెలిపారు. లాలుతండా గ్రామపంచాయతీ సిపిఐ పార్టీ అభ్యర్థి నూనావత్ హతిరాం ఘనవిజయం సాధించారు. ఈ సందర్భంగా గెలిపించిన గ్రామ పంచాయతీ ప్రజలకు అయన కృతజ్ఞతలు తెలిపారు. హేమచంద్రాపురం గ్రామపంచాయతీ సిపిఐ పార్టీ అభ్యర్థి కంగల అంజలి ఘనవిజయం సాధించారు. ఈ సందర్భంగా గెలిపించిన గ్రామ పంచాయతీ ప్రజలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. లక్ష్మీపురం గ్రామపంచాయతీ సిపిఐ పార్టీ అభ్యర్థి బాడిష మౌనిక ఘనవిజయం సాధించారు. ఈ సందర్భంగా గెలిపించిన గ్రామ పంచాయతీ ప్రజలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. బంగారు చెలక గ్రామపంచాయతీ సిపిఐ పార్టీ అభ్యర్థి మలకం ఉమా మహేశ్వరి ఘనవిజయం సాధించారు. ఈ సందర్భంగా గెలిపించిన గ్రామ పంచాయతీ ప్రజలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# మూడవ విడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంతం

మొదటి పేజీ తరువాయి

ఉదయం 9 గంటల వరకు 27.45 శాతం, 11 గంటలకు 60.84 శాతం, 1 గంట వరకు 86.65 శాతం పోలింగ్ నమోదైందని, ఒంటి గంట వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఓటర్లకు టోకెన్ అందించి ఓటు హక్కు వినియో గించుకునే అవకాశం కల్పించా మని, వారితో కలిపి మొత్తం ఖమ్మం జిల్లాలో మూడవ విడత 88.84 శాతం పోలింగ్ నమోదైందని అన్నారు. మూడవ విడత పోలింగ్ నిర్వహించిన ఏన్కూర్ మండలంలో 89.50 శాతం, కల్లూరు మండలంలో 90.72 శాతం, పెనుబల్లి మండలంలో 88.98 శాతం, సత్తుపల్లి మండలంలో 87.36 శాతం, సింగరేణి మండలంలో 87.29 శాతం, తల్లాడ మండలంలో 88.14 శాతం, వేంసూర్ మండలంలో 90.63 శాతం పోలింగ్ నమోదైందని,



మొత్తం 2 లక్షల 43 వేల 983 మంది ఓటర్లకు గాను 2 లక్షల 16 వేల 765 మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని, మొత్తంగా మూడవ విడతలో 88.84 శాతం పోలింగ్ నమోదు అయినట్లు



కలెక్టర్ అన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తల్లాడ మండలం పినపాక జెడ్పీహెచ్ఎస్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ సరళిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ లోని వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ ద్వారా పోలింగ్ సరళిని పర్యవేక్షణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది, టెక్నికల్ టీం సభ్యులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్

మొదటి పేజీ తరువాయి

శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా గ్రామాలలో ముందస్తు జాగ్రత్తలతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద ఎక్కువ మందిని గుంపులుగా లేకుండా చర్యలు తీసుకున్నారు. ప్రశాంతంగా వున్న గ్రామాల్లో సమస్య సృష్టించే వ్యక్తులను ముందుస్తుగానే బైండోవర్ చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని పేర్కొన్నారు. ఒంటి గంట వరకు వచ్చి క్యూలైన్‌లో ఉన్న వారందరికీ ఓటు వేసే అవకాశాన్ని ఎన్నికల అధికారులు కల్పించారని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పట్టిష్టమైన బందోబస్త్ తో పోలీస్ అధికారులు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు..

# కిష్టారం గ్రామ సర్పంచ్‌గా నరుకుళ్ళ రాజేశ్వరి ఘనవిజయం

మొదటి పేజీ తరువాయి

ఈ ర్యాలీలో సర్పంచ్ నరుకుళ్ళ రాజేశ్వరి, అప్పారావు మాట్లాడుతూ తనకు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. గెలుపుతో విశ్రమించకుండా గ్రామస్తులు తనపై ఉంచిన బాధ్యతను భక్తిశ్రద్ధలతో నెరవేరుస్తానని, గ్రామ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ విజయోత్సవంలో గ్రామ పెద్దలు ఉడతనేని అప్పారావు, నరుకుళ్ళ అప్పారావు, రావి నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ ములకలపాటి విష్ణువర్ధన్, మాజీ ఉపసర్పంచ్ కొలపనేని ధనంజయ్, కాంగ్రెస్ యువ నాయకులు నరుకుళ్ళ రవి, గుడ్లూరి రవి, మాజీ సర్పంచ్ రేణుక ఈశ్వర్, భద్రం, మారోజు నాగేశ్వరరావు, మారోజు శ్రీను, వార్డు మెంబర్లు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన సర్పంచ్ రమాదేవి.. వార్డు సభ్యులు..





**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )–** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో దమ్మపేట గ్రామపంచాయతీ సర్పంచ్ గా గెలుపొందిన పగడాల రమాదేవి,గెలుపొందిన గ్రామపంచాయతీ వార్డు సభ్యులు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డిని పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచిలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగిలేటి ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్ పగడాల రమాదేవిని, వార్డు సభ్యులను అభినందించారు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు అనంతరం పగడాల రాంబాబు రమాదేవి దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ క్రమంలోనే పంచాయతీ ప్రజల సమస్యల పరిష్కారానికి అన్నివేళలా అందుబాటులో ఉండాలని గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి పంచాయతీ పాలకవర్గానికి తెలిపారు. మంత్రి పొంగిలేటిని కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిన్న శెట్టి యుగంధర్, యువజన నాయకుడు చామర్తి గోపి శాస్త్రి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ జట్టి వెంకటేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## కొత్త కాలనీలో అయ్యప్ప స్వాముల హోమగుండ ప్రవేశం



**ఇల్లందు ఆర్‌సి, సూర్య (మేజర్‌న్యూస్)–** స్థానిక ఆర్ అండ్ ఆర్ కాలనీలోని నవ దుర్గా ఆలయంలో మంగళవారం రాత్రి అయ్యప్ప స్వాములు హోమగుండ ప్రవేశం చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు రామ్ లాల్ ఆధ్వర్యంలో హోమగుండ ప్రవేశాన్ని చూడడానికి వచ్చిన భక్తులకు అల్పాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నేత దిండిగల రాజేందర్, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు రంగనాథ్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జబ్బర్, నాయకులు అబ్దుల్ నబి, శ్రీకాంత్, సునీల్, బిఎస్సార్, లలిత్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ త్రిబుల్ ఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఉపసర్పంచ్



**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండలంలోని విద్యానగర్ గ్రామ పంచాయతీ పరిధిలోగల పొంగులేటి కార్యాలయంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డిని బుదవారం ఎన్.కె.నగర్ గ్రామ పంచాయతీ నూతన ఉప–సర్పంచ్ మిడిదొడ్డి.లక్ష్మి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు ఉపసర్పంచ్ లక్ష్మీను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ఖమ్మం ఎంపీ ను ఎన్.కె.నగర్ గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. ఖమ్మం ఎంపీ సానుకూలంగా స్పందించి గ్రామ అభివృద్ధి కి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఊకంటి గోపాలరావు , జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటికార్తీక్, గొల్లశ్రీను, నాగేంద్ర త్రివేది, సంపత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్, ఉప సర్పంచ్‌లను అభినందించిన ఎమ్మెల్యే జారే.. రాష్ట్ర అధ్యక్షులు ఆలపాటి..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో బీ ఆర్ ఎస్ అభ్యర్థి పై విజయం సాధించి గ్రామపంచాయతీ సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేయనున్న పగడాల రమాదేవి, ఉప సర్పంచ్ గా ఎన్నికైన ఆంగోతు శ్రీను, వార్డు సభ్యులు కలసి అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణను, తెలంగాణ రాష్ట్ర పామాయిల్ రైతు సంఘం అధ్యక్షుడు ఆలపాటి రామచంద్ర ప్రసాద్ ను అల్లిపల్లి గ్రామంలో ఉన్న ఆలపాటి నివాసం లో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా గెలుపొందిన పంచాయతీ పాలకవర్గాన్ని అభినందించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు ఆలపాటి రామచంద్ర ప్రసాద్ మాట్లాడుతూ దమ్మపేట గ్రామపంచాయతీ పీఠాన్ని కాంగ్రెస్ అభ్యర్థి పగడాల రమాదేవి దక్కించుకోవడం పట్ల ఆయన హర్ష వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే ఈ గెలుపు కార్యకర్తల్లో కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో మనోబలాన్ని నింపిందని త్వరలో జరగనున్న జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలలో ఇదే ఉత్సాహాన్ని కనబరిచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కార్యకర్తలను ఆయన కోరారు. ఈ దిశలోనే నూతనంగా విజయం సాధించిన పంచాయతీ పాలకవర్గం గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం నూతన ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని ఆయన సూచించారు. అంతేకాకుండా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించిన గ్రామపంచాయతీ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కె.వి.సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిన్న శెట్టి చిట్టిబాబు, మండల కాంగ్రెస్ నాయకులు చిన్నశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు పాల్గొన్నారు.

## నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో చారిత్రాత్మక పుస్తకం ఆవిష్కరణ



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) –** నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు ఎస్.జె.కె. అహ్మద్ ఆధ్వర్యంలో చారిత్రాత్మక పుస్తకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రముఖ రచయిత సయ్యద్ నషీర్ అహ్మద్ రచించిన "అల్లూరికి అండగా నిలిచిన ఫజుల్లా ఖాన్,షేక్ మదీనా" అనే పరిశోధనాత్మక పుస్తకాన్ని బుధవారం పాల్వంచ పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు మంతపురి రాజు గౌడ్ పాల్వంచలోని ఓ హోటల్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంతపురి రాజు గౌడ్ మాట్లాడుతూ చారిత్రాత్మక అంశాలతో కూడిన ఈ పుస్తకం పరిశోధకులకు, విద్యార్థులకు, భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఇలాంటి పుస్తకాలు సమాజానికి అత్యంత అవసరమని పేర్కొన్నారు. మహనీయుల జీవిత చరిత్రలను పుస్తక రూపంలో తీసుకువచ్చి వారి ధైర్యసాహసాలు, త్యాగాలను నేటితరానికి తెలియజేస్తున్న రచయిత సయ్యద్ నషీర్ అహ్మద్ సేవలు అభినందనీయమని ఆయన అన్నారు. గతంలో కూడా నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో "మహాత్మా గాంధీ ముస్లిం సహచరులు, అనుచరులు", "పండిత్ రామ్‌ప్రసాద్ బిస్మిల్ – అష్ఫాఖుల్లా ఖాన్", "ఆధునిక భారతదేశపు తొలి ముస్లిం ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్" వంటి చారిత్రాత్మక పుస్తకాలను ఆవిష్కరించి విద్యార్థులకు పంపిణీ చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన సంఘం, జనతా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్.జె.కె. అహ్మద్, జై తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సయ్యద్ రషీద్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎండి. మంజూర్, పాల్వంచ కళాపరిషత్ ప్రధాన కార్యదర్శి వేముల కొండలరావు, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బండి లక్ష్మణ్, పాండురంగాపురం పోస్టుమాస్టర్ బండి ఎల్లారావు, మలి దశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బుడగం నాగేశ్వరరావు, జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు గద్దర్ భాష, మాజీ కౌన్సిలర్ ఎండి. ఆరిఫ్, న్యాయవాది ఎండి ఆసీం, నేతాజీ యువజన సంఘం సభ్యులు సయ్యద్ అక్బర్, జిల్లేపల్లి స్టాలిన్, ముగుది శ్రీరామ్, భద్రం, ఎండి.యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు బ్లాక్ వేలంలో సింగరేణికి అన్యాయం చూస్తే సహించబోం

### అదాని, మెగా, ఏఎంఆర్, కంపెనీలకు కేటాయిస్తే అడుగుపెట్టనివ్వం

### గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయుసీ అధ్యక్ష, కార్యదర్శులు వాసిరెడ్డి, కోరిమి

### శేషగిరిభవన్ లో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశం




**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) –** ప్రభుత్వం చేపడుతున్న బొగ్గు బ్లాక్ వేలంలో సింగరేణి బొగ్గు పరిశ్రమకు అన్యాయం చేయాలని చూస్తే సహించేదిలేదని, సింగరేణి బొగ్గు పరిశ్రమను పరిరక్షించు కుంటామని ఏఐటీయూసీ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శి సింగరేణి గుర్తింపు సంఘం నేతలు వాసిరెడ్డి సీతారామయ్య,కొరిమి రాజకుమార్ స్పష్టం చేసారు. బుధవారం కొత్తగూడెం శేషగిరి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మణుగూరు. పీకే ఓపెన్ కాస్ట్ డిప్ ఎక్స్టెన్షన్ ప్రాజెక్టుల సంబంధించి సింగరేణి బొగ్గు పరిశ్రమకే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుల తవ్వకాల పొడిగింపుకు సంబంధించి సింగరేణి పరిశ్రమకు మాత్రమే అవకాశం ఇచ్చి తీరాలని, లేదంటే అడ్డుకుంటామని హెచ్చరించారు. సింగరేణి సంస్థ కాకుండా అదాని, మెగా కృష్ణారెడ్డి, ఏఎంఆర్ లాంటి ప్రైవేటు కంపెనీలకు బొగ్గు బ్లాక్ లను ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుల తవ్వకాల పొడిగింపులను అప్పగిస్తే ఆ సంస్థలను అడుగుపెట్టనివ్వమని తేల్చి చెప్పారు. తెలంగాణ ఉద్యమ తరహాలు సింగరేణి సంస్థను కాపాడుకునేందుకు పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. మణుగూరు పీకే ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులను సింగరేణికి అప్పగించకపోతే యావత్తు సింగరేణి పరిశ్రమకే నష్టం జరిగే పరిస్థితి తలెత్తుతుందన్నారు. కంపెనీ మనుగడేకే ప్రశ్నార్థక పరిస్థితి ఎదురవుతుందన్నారు.. గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వంతో పోల్చుకుంటే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగిందన్నారు. అలాగే డీఎంఎఫ్, సింగరేణి సిఎస్ఆర్ నిధులు స్థానిక ప్రాంతాలకు కాకుండా ఇతర ప్రాంతాలకు తరలిపోతున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం నిధుల దుర్వినియోగానికి పాల్పడుతుందని ఆరోపించారు. సింగరేణి బొగ్గు పరిశ్రమను పరిరక్షించుకోవడం కోసం, బొగ్గు బ్లాక్లను సాధించుకోవడం కోసం పరిరక్షణ సమితి పేరిట అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా, కార్మికసంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. బొగ్గు పరిశ్రమను కాపాడుకునేందుకు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, బ్రాంచ్ కార్యదర్శిలు మల్లికార్జునరావు, రాంగోపాల్, రమణమూర్తి, ఏఐటీయూసీ నాయకులు వీరస్వామి, క్రిస్టోఫర్, ఎర్రగని కృష్ణయ్యా, సందబోయన శ్రీనివాస్, హుమాయూన్, రాములు, బండారి మల్లయ్య, మండల రాజేశ్వరరావు, లక్ష్మీనారాయణ, నరేష్, చంద్రయ్యా, తదితరులు పాల్గొన్నారు.

# అధైర్య పడకండి అండగా ఉంటాం..

### దారా రోహిణి యుగంధర్..



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్)** - రాజకీయాలలో గెలుపు ఓటములు సహజమని ఓటమి గెలుపుకు నాంది అని గెలిచిన ఓడిన ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ధారా రోహిణి యుగంధర్ అన్నారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిని చవిచూసిన ధారా రోహిణి మండల కేంద్రంలోని ఆమె నివాసం వద్ద గెలుపొందిన వార్డు సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు దారా యుగంధర్ మాట్లాడుతూ ఓటమిపాలైన వార్డు సభ్యులు అధైర్య పడకుండా గ్రామపంచాయతీ ప్రజల సమస్యలపై గళం అవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. గెలుపొందిన వార్డు సభ్యులు ప్రజా సమస్యల పరిష్కారానికి బాటలు వేయాలని ఆయన అన్నారు. గ్రామపంచాయతీ ప్రజలకు నీటి పన్నులు ఇంటి పన్నులు కట్టనవసరం లేదంటూ వాగ్దానాలు చేసి ప్రజలకు పలు హామీలను ఇచ్చిన అభ్యర్థులతో హామీలు అమలు చేసే విధంగా ప్రతిపక్ష వార్డు సభ్యులు ప్రశ్నించే గొంతుక అయ్యి ప్రజల పక్షాన నిలబడాలని ఆయన తెలిపారు ఈ క్రమంలోనే గెలుపొందిన వార్డు సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఎండి వలిపాషా, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, పాకనాటి శ్రీనివాసరావు, మైనారిటీ నాయకులు అబ్దుల్ జిన్నా, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగరామవరంలో కాంగ్రెస్ విజయభేరి








### సర్పంచ్‌గా బానోత్ జానీ

### ఉపసర్పంచ్ చావల పురుషోత్తం

**లక్ష్మీదేవిపల్లి, సూర్య ( మేజర్ న్యూస్) -** స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని తెలగరామవరం పంచాయితీ లో కాంగ్రెస్ జెండా ఎగిరవేశారు. బుధవారం మూడవ విడత ఎన్నికల్లో భాగంగా జరిగిన సర్పంచ్ ఎన్నికలలో తెలగరామవరం సర్పంచ్ ఎన్నికల్లో 157 ఓట్ల మెజారిటితో సర్పంచ్ గా బానోత్ జానీ, ఉపసర్పంచ్ చావల పురుషోత్తం కాంగ్రెస్ జెండాను ఎగురవేశారు. ఈ గెలుపు తో పంచాయితీ లో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, అభిమానుల్లో రంగులు, టపాసులతో పండుగ వాతావరణం నెలకొంది.

# రైతులు ఆర్థిక అభివృద్ధి సాధించాలి

### కలెక్టర్ జితేష్ వి పాటిల్



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)** - రైతులు తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభాలు పొంది ఆర్థిక అభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం మండలంలోని సోంపల్లి గ్రామంలో ఆదర్శ రైతు గాదె నర్సిరెడ్డి పొలం వద్ద జిల్లా విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో కలెక్టర్ పర్యవేక్షణలో డ్రోన్ల సహాయంతో వరి వంగడాలను వెదజల్లడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ఎక్కువగా వరి వంగడాలను సాగు చేయడం అంతర్గత పంటలు వెయ్యకపోవడంతో రైతులు నష్టపోతున్నారని తెలిపారు. అదేవిధంగా డ్రోన్ల వినియోగం చాలా లాబాదాయకంగా ఉంటుందని అన్నారు. రైతులకు ప్రధాన సమస్యగా కూలీల ఖర్చులు ఎక్కువ కావడంతో రైతులకు ఆదాయం తగ్గి ఆశించిన లాభం రాక నష్టపోతున్నట్లు తెలిపారు. రైతులు కౌజు పిట్టలు, బాతులు, చాపల పెంపకం కొర్రమీనులు వంటి ఆదాయ మార్గాలను ఎంచుకొని కొత్త తరహాలో వ్యవసాయం సాగు చేయుట ద్వారా మేలైన ఉత్పత్తులు సాధించవచ్చు అన్నారు. పలు రకాల కూరగాయల వైపు మొగ్గు చూపాలని సూచించారు. కొన్ని రకాల పంటలకు కోతుల బెడద ఉన్నందున రైతులు వాక్కాయ చెట్లను పెంచడంతో కోతులు బెడద నుంచి ఉపశమనం కలుగుతుందని అన్నారు. ఆదర్శ రైతు గాదె నర్సిరెడ్డి పొలంలో కృషి విజ్ఞాన కేంద్రం నూతన సాగు విధానాన్ని ఎంపిక చేయడం అభినందనీయమని తెలిపారు. వ్యవసాయ సాగులో అనుభవం ఉన్న రైతులు అనుభవం లేని రైతులకు సూచనలు సలహాలు తీసుకుని లాభదాయకమైన పంటలను వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన రైతులతో మాట్లాడారు. ఆదర్శ రైతు గాదె నర్సిరెడ్డిని ఆదర్శవంతంగా తీసుకొని ప్రతి రైతు వ్యవసాయ పద్ధతులు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ తాతారావు, భరత్ రైతులు కైపు సుబ్బరామిరెడ్డి, సొసైటీ డైరెక్టర్లు తోకల అనిత, కొండారెడ్డి బిజ్జం వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచుల ప్రమాణస్వీకారం వాయిదా..

### ఈనెల 22న ముహూర్తం..

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) -** ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచుల ప్రమాణ స్వీకార మహోత్సవం ఈ నెల 20 వ తేదీన జరగనుండగా ముహూర్తంలో ఇబ్బందులు ఉండటం చేత ఈనెల 22వ తేదీ సోమవారం సర్పంచుల ప్రమాణ స్వీకార మహోత్సవానికి రాష్ట్ర ప్రభుత్వం ముహూర్తం ఫిక్స్ చేసింది. ఈ సందర్భంగా మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్ లు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. సుమారు 3 సంవత్సరాలు అనంతరం గ్రామ పంచాయతీ లు పాలకవర్గం లతో కళ కళ లాడానున్నాయి.

# నేడు జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన

### గెలిచిన 5 నియోజకవర్గాల నూతన ప్రజా ప్రతినిధులతో భేటీ



**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నేడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యటించనున్నారని మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు మండలంలో విద్యానగర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఇటీవల ఎన్నికైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 5 నియోజకవర్గాలకు చెందిన గ్రామపంచాయతీ నూతన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కలిసి అభినందించనున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికైన గ్రామపంచాయతీ ప్రజా ప్రతినిధులు సకాలంలో హాజరుకావాలని దయాకర్ రెడ్డి కోరారు. అదే విధంగా జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు మంత్రి అందుబాటులో ఉంటారని ఆయన పేర్కొన్నారు.

# నూతన సర్పంచ్, ఉప సర్పంచ్‌లను అభినందించిన మంత్రి పొంగులేటి



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) -** ఈనెల 14వ తేదీన జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల రణరంగంలో దమ్మపేట గ్రామపంచాయతీ పీఠాన్ని కైవసం చేసుకున్న పగడాల రమాదేవి, గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ గా ఎన్నికైన ఆంగోతు శ్రీనులను తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం అభినందనలు తెలిపారు. మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్, ఉపసర్పంచ్ లకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. గ్రామపంచాయతీ అభివృద్ధికి పాటుపడాలని ఆయన సూచించారు.

# పాయం స్వాతి గెలుపు సంబరాల్లో పాల్గొన్న మైనారిటీ నేత ఇబ్రహీం



**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) -** ఇల్లందు మండలం బాలాజీ నగర్ గ్రామ పంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఘన విజయం సాధించిన పాయం స్వాతి గెలుపు సంబరాల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ మైనారిటీ విభాగం కార్యదర్శి మహమ్మద్ ఇబ్రహీం పాల్గొన్నారు. శాసనసభ్యులు కోరం కనకయ్య ఆదేశాల మేరకు పోటీచేసి ప్రజల ఆదరాభిమానాలతో స్వాతి గెలుపొందిందని ఇబ్రహీం అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయ సహకారాలతో, ఎమ్మెల్యే కోరం కనకన్న సూచనల మేరకు బాలాజీ గ్రామపంచాయతీ మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. బాలాజీ నగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా స్వాతి నీ ప్రజలు ఎన్నుకోవడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఆమె విజయానికి కృషి చేసిన కార్యకర్తలందరికీ ఇబ్రహీం కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

# నూతన సర్పంచ్ ధనలక్ష్మిని అభినందించిన సున్నం నాగమణి



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )-** ఈనెల 14వ తేదీన జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో మండల పరిధిలోని రాచూరుపల్లి గ్రామపంచాయతీ బీ ఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన కునుసోతు ధనలక్ష్మిని బుధవారం బీ ఆర్ యస్ రాష్ట్ర నాయకురాలు, ములకలపల్లి మాజీ జెడ్పిటిసి సున్నం నాగమణి అభినందించారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కునసోతు చిట్టిబాబు ఉన్నారు.

## ఇల్లందు మండలంలో కాంగ్రెస్ అభ్యర్థుల ముందంజ

### కొనసాగుతున్న ఓట్ల లెక్కింపు

**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) –** ఇల్లందు మండలంలో బుధవారం నాడు జరిగిన మూడవ విడత గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు మెంబర్ల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ముందంజలో ఉన్నారు. మండలంలోని 27 గ్రామపంచాయతీలలో ఓట్ల లెక్కింపు కొనసాగుతున్నది. మండలంలోని 29 గ్రామ పంచాయతీలకు గాను రెండు పంచాయతీలు ఏకగ్రీవమైన విషయం పాఠకులకు విధితమే. అయితే ఈ 27 గ్రామపంచాయతీలలో కాంగ్రెస్, టిఆర్ఎస్, న్యూ డెమోక్రసీ పార్టీలకు చెందిన అభ్యర్థులు సర్పంచ్, వార్డ్ మెంబర్ల స్థానాలకు పోటీ చేశారు. ఇల్లందు మండలంలోని మొత్తం 29 గ్రామపంచాయతీలలో మొత్తం 222 వార్డులు ఉండగా కాంగ్రెస్, టిఆర్ఎస్, న్యూ డెమోక్రసీ, ఇండిపెండెంట్ అభ్యర్థులు పోటీ చేశారు. మండలంలోని 29 పంచాయతీలలో 20,687 మంది పురుష ఓటర్లు, 22,042 మంది మహిళా ఓటర్లు కలుపుకొని మొత్తం 42,729 మంది ఉన్నారు. ఇందులో బుధవారం జరిగిన ఎన్నికల్లో 16,736 పురుష ఓటర్లు, 17,725 మహిళా ఓటర్లు కలుపుకొని మొత్తం 34, 461 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా మొత్తం 80.65% ఓట్లు పోలైనట్లు అడిషనల్ డిస్టిక్ ఎలక్షన్ అథారిటీ, జిల్లా పంచాయతీ అధికారి తెలిపారు.

## మండలంలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన .ఎస్ పి.



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలో మూడో విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఓఎస్ డి బుధవారం పరిశీలించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడ పరిస్థితులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పరిశీలించారు. జిల్లాలో పంచాయితీ ఎన్నికల మూడో విడత పోలింగ్ లో మండలంలోని, టేకులపల్లి,దాసుతండా పోలింగ్ కేంద్రాలను పరిశీలించి,అక్కడ విధులలో ఉన్న పోలింగ్ అధికారులు, పోలీస్ అధికారులు,సిబ్బందికి ఎస్పీ పలు సూచనలు చేశారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులంతా అప్రమత్తతో పనిచేయాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై ,ఎన్నికల నియమావళి ఉల్లంఘన క్రింద కేసులు నమోదు చేసి ,కఠినంగా వ్యవహరించాలని అన్నారు.ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ ముగిసే వరకు అధికారులంతా బాధ్యతగా తమ విధులను నిర్వర్తించాలని తెలిపారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న ఉపాధ్యాయుడు



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** ఆళ్లపల్లి మండల పరిధిలోని నడిమిగూడెం ఏజెన్సీ గ్రామానికి చెందిన కోయగూడెం ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయుడు కొమరం రాంబాబు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## గుండాల మండలంలో గెలిచిన సర్పంచులు వీరే



గుండాల సర్పంచ్ కోరం సీతారాములు (న్యూ డెమోక్రసీ)



దామరతోగు సర్పంచ్ కల్తీ కృష్ణారావు (కాంగ్రెస్)



మామకన్ను సర్పంచ్ కల్తీ రజిత (స్వతంత్ర)



శంభునిగూడెం సర్పంచ్ ఈసం సుమలత (కాంగ్రెస్)



చెట్టుపల్లి సర్పంచ్ ఢిల్లీ వసంతరావు (కాంగ్రెస్)



పడుగొనిగూడెం సర్పంచ్ ఈసం సంజీవరావు (కాంగ్రెస్)



సాయనపల్లి సర్పంచ్ కల్తీ కృష్ణవేణి (కాంగ్రెస్)



కాచనపల్లి సర్పంచ్ జర్పుల కిషన్ (న్యూ డెమోక్రసీ)



రోల్లగడ్డ సర్పంచ్ భూక్య మంగమ్మ (బిఆర్ఎస్)



లింగగూడెం సర్పంచ్ చింతా వెంకటేశ్వర్లు (స్వతంత్ర)



ముత్తాపురం సర్పంచ్ కల్తి రాధా (స్వతంత్ర)

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో ఎన్నికలలో భాగంగా గుండాల మండలంలో 11 గ్రామ పంచాయతీలకు గాను దామరతోగు, మామకన్ను గ్రామపంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. దామరతోగు గ్రామపంచాయతీ సర్పంచ్ గా కల్తీ కృష్ణారావు ( కాంగ్రెస్), మామ కన్ను గ్రామపంచాయతీ సర్పంచ్ గా కల్తి రజిత (స్వతంత్ర) ఏకగ్రీవం అయ్యారు. కాగా బుధవారం జరిగిన 9 గ్రామ పంచాయితీ ఎన్నికలలో గుండాల గ్రామపంచాయతీ సర్పంచ్ గా కోరం సీతారాములు (న్యూడెమోక్రసీ), శంభుని గూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఈసం సుమలత (కాంగ్రెస్), చెట్టుపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఢిల్లీ వసంతరావు (కాంగ్రెస్), పడుగోని గూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఈ సంజీవరావు (కాంగ్రెస్), సాయనపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా కల్తి కృష్ణవేణి (కాంగ్రెస్), కాచనపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా జర్పుల కిషన్ (న్యూడెమోక్రసీ), రోళ్లగడ్డ గ్రామపంచాయతీ సర్పంచ్ గా బుక్య మంగమ్మ (బిఆర్ఎస్), లింగగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ గా చింతా వెంకటేశ్వర్లు (స్వతంత్ర), ముత్తాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ గా కల్తీ రాధా (స్వతంత్ర) సమీప అభ్యర్థులపై విజయ దుందుభి మోగించారు.

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

### మండల వ్యాప్తంగా 88,09 శాతం పోలింగ్ నమోదు

### 10 పంచాయతీలు కాంగ్రెస్, బిఆర్ఎస్ 2 గ్రామపంచాయతీలు ఘన విజయం



















**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** స్థానిక సంస్థల ఎన్నికలు తుది విడత ఆళ్లపల్లి మండలంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు ముగిశాయి.ఆళ్లపల్లి మండలంలో 9314 ఓటర్లు పురుషులు 4641 మహిళలు 4673 ఉండగా 8205 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో 88.09 శాతం ఓట్లు నమోదయ్యాయి.12 గ్రామపంచాయతీలకు జరిగిన ఎన్నికలు జరగగా 8205 మంది ఇందులో పురుషులు 4142 మహిళలు 4063 ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల కేంద్రాల వద్దపటిష్ట భద్రతతో ఎన్నికలు నిర్వహించి మండలంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడం పట్ల పలు రాజకీయ పార్టీలు ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.12 గ్రామపంచాయతీల సర్పంచ్ ఫలితాల వివరాల్లోకి వెళితే... ఆళ్లపల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి వాసం సుస్మిత,మర్కోడు కాంగ్రెస్ అభ్యర్థి సుతారి రమాదేవి అనంతోగు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కల్తి వెంకటేశ్వర్లు, పెద్ద వెంకటాపురం సిపిఐ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి వజ్జ ఉమా,పాతూరు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఈసం రుక్మిణి, రామంజిగూడెం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మోకాళ్ళ శేఖర్,రాఘవపురం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామనర్సయ్య, బొడాయికుంట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏడుల్ల శ్రావణి, నడిమిగూడెం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తెల్లం సంధ్య కుమారి, అడవిరామవరం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం సూర్యకాంతం, దొంగతోగు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బచ్చల పాపారావు, పలు పార్టీల సర్పంచ్ అభ్యర్థులు ఘన విజయం సాధించడంతో పార్టీ కార్యకర్తలు రంగులు పూసుకుంటూ హర్షాతిరేకాలు వెల్లువెత్తుతున్నాయి.

# ముగిసిన మూడవవిడత సర్పంచ్ ఎన్నికలు







**23 గ్రామపంచాయతీలకు కొత్త సర్పంచ్ లు**

**మండల వ్యాప్తంగా 88.17శాతం ఓటింగ్ నమోదు**

**జూలూరుపాడు మండల వ్యాప్తంగా 24 గ్రామ పంచాయతీలు**

**శంభుని గూడెం,వినోభనగర్ పంచాయతీ ఎన్నికలు ఏకగ్రీవం**

**కోర్టు సూచనతో జూలూరుపాడు గ్రామ సర్పంచ్ ఎన్నికలు నిలిపివేత**

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** మండలంలోని 21గ్రామ పంచాయితీ లకు బుధవారం జరిగిన ఎన్నికల్లో 88.71శాతం పోలింగ్ నమోదయింది. మండలంలోని వినోభ నగర్ సర్పంచ్ గా గంగావత్ నవీన్, శంభునిగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ గా తాటి సువార్త లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జూలూరుపాడు గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహణ కోర్టు ఆదేశాలతో నిలిపివేసారు.మండలంలోని 21 గ్రామ పంచాయతీల్లో స్థానిక పోలింగ్ కేంద్రాల్లో ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు భారీగా చేరుకుని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల నిర్వహణ అధికారులు పోలింగ్ కేంద్రాల వద్ద వృద్ధులు,వికలాంగులకు అవసరమైన వీల్ చైర్,వాకర్ లను ఉంచి వారు ఓటు ను వినియోగించుకునేలా ఏర్పాట్లు చేసారు.ఓటింగ్ జరిగే తీరును భద్రాద్రి జిల్లా ఎస్పి రోహిత్ రాజ్,కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రహమాన్ పర్యవేక్షించారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనియా సంఘటనలు జరగకుండా భద్రతను కట్టుదిట్టం చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. మండల ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించు కునేందుకు దూర ప్రాంతాల నుంచి వచ్చారు.జూలూరుపాడు మండల పరిధిలోని చింతల తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి ధర్మ సోత్ పద్మ(కాంగ్రెస్)140 ఓట్ల మెజార్టీతో గుగులోత్ హచ్చిపై గెలుపొందారు. గురువాగు తండ గ్రామపంచాయతీలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీచేసిన భూక్య లక్ష్మి( కాంగ్రెస్)60 ఓట్ల ఆధిక్యంతో బానోత్ లక్ష్మి పై గెలిచారు.కొత్తూరు గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అక్కుల నరసింహారావు తన అన్న అక్కుల రాములు( సిపిఐ) పై 25 ఓట్ల తేడాతో గెలిచారు.సాయిరాం తండా గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బరిలో నిలిచిన బానోతు సుమలత తన ప్రత్యర్థి దారావత్ రోజా పై గెలుపొందారు.గుండ్లరేవు గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీచేసిన భూక్య చంద్రబాబు బానోత్ జగన్ పై వంద ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.గాంధీనగర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బానోత్ మంగులాల్ తన సమీప ప్రత్యర్థి దారావత్ దేవిక పై 3 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.బోజ్యాతండా గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థి లావిడియా ద్వాళి తనపై పోటీచేసిన దారావత్ కైకపై 187 ఓట్ల మెజార్టీతో గెలిచారు. అన్నారు పాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి భూక్య ప్రసాద్ తన ప్రత్యర్థి బాదావత్ శాంతి పై 250 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. గుండెపుడి గ్రామ పంచాయతీ సర్పంచ్ గా భూక్యా అరుణ(కాంగ్రెస్)356 ఓట్ల భారీ ఆధిక్యంతో తన ప్రత్యర్థి బానోత్ వసంత పై ఘన విజయం సాధించారు. కరివారిగూడెం గ్రామపంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థిగా బోడ దుర్గ 12 ఓట్ల మెజారిటీతో అంగోత్ ధనమ్మ పై గెలిచారు.సూరారం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికల బరిలో నిలిచిన చింత జగన్నాథం తన సమీప ప్రత్యర్థి బానోత్ హరిలాల్ పై 25ఓట్ల మెజారిటీతో గెలిచారు.వెంగన్నపాలెం గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి ఎన్నికల బరిలో నిలిచిన స్వాతంత్ర అభ్యర్థి ఆంగోతు రామారావు 40 ఓట్ల మెజారిటితో తన ప్రత్యర్థి యదలపల్లి శశికళ పై గెలుపొందారు. నల్లబండ బోడు గ్రామ పంచాయతీకి స్వాతంత్ర అభ్యర్థి గడిగ సింధు బచ్చల ఝాన్సీ రాణి పై ఒక్క ఓటు తేడాతో గెలుపొందారు.అనంతారం గ్రామ సర్పంచ్ గా కొరసా రమేష్ తన సమీప ప్రత్యర్థి ఈసం స్రవంతి పై రెండు ఓట్ల తేడాతో గెలిచారు.లోపల మాచిన పేట గ్రామ పంచాయతీలో స్వాతంత్ర అభ్యర్థి బానోత్ కృష్ణ సపావట్ వినాయకుమారి పై గెలుపొందారు.కొమ్ముగూడెం గ్రామ పంచాయతీకి సర్పంచ్ గా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి భూక్య జ్యోతి తన ప్రత్యర్థి బానోత్ వినోద పై 280 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు.మాచినేనిపేట తండా గ్రామపంచాయతీ సర్పంచ్ గా లకావత్ రెడ్డి (బిఆర్ఎస్) లకావత్ జానకి పై విజయం సాధించారు.బేతాళ పాడు గ్రామపంచాయతీ సర్పంచ్ గా గుగులోతు సునీత బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీచేసి 478 ఓట్లతో గుగులోత్ లక్ష్మి పై భారీ ఆధిక్యంతో గెలిచారు.కాకర్ల గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బానోత్ బుల్లి 400 ఓట్ల భారీ ఆధిక్యంతో బానోత్ ఘమ్మ పై గెలుపొందారు.పాపకొల్లు గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బాధవత్ రాంబాబు తన ప్రత్యర్థి అజ్మీరా రాంబాబు పై 176 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు.పడమటి నర్సాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ గా సంగం లక్ష్మి కుమారి కాంగ్రెస్ పార్టీ తరపున బరిలో నిలిచి తన ప్రత్యర్థి బాదావత్ జయ పై 168 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థులు,వార్డు సభ్యులు, వారి మద్దతుదారులతో కలసి గ్రామాల్లో బాణాసంచా కాల్చుతూ రంగులను చల్లుకుని ప్రదర్శన నిర్వహించారు.

# విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న టిప్పర్

**తప్పిన పెను ప్రమాదం**

**స్వల్ప గాయాలతో బయటపడ్డ డ్రైవర్, క్లీనర్**





**కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)-** టిప్పర్ వాహనం విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న ఘటన రామవరం బేతానియా చర్చి వద్ద బుధవారం జరిగింది. స్థానికులు తెలిపి వివరాల ప్రకారం టేకులపల్లి నుంచి రుద్రంపూర్ వైపునకు వస్తున్న టిప్పర్ వాహనం మరో ఏచర్ వాహనాన్ని తప్పించబోయి హై టెన్షన్ విద్యుత్ సరఫరా చేసే స్తంభాన్ని ఢీకొట్టింది. విద్యుత్ స్తంభాన్ని ఢీకొనే సమయంలో వాహనంలో డ్రైవర్ తో పాటు క్లీనర్ కూడా ఉన్నాడు. వాహనం పూర్తిగా అదుపుతప్పి వెళ్లి విద్యుత్ స్తంభాన్ని బలంగా ఢీకొంది. డ్రైవర్ క్లీనర్ ఇద్దరు ముందు క్యాబిన్లో చిక్కుకుపోయారు. ఘటన జరిగిన వెంటనే స్థానికులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. ప్రమాద సమయంలో హై టెన్షన్ విద్యుత్ వైర్ల నుంచి ఎలాంటి విద్యుత్ సరఫరా జరగకపోవడంతో డ్రైవర్ ఎర్రయ్య క్లీనర్ స్వామిలు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఘటన జరిగిన వెంటనే స్థానికులు టూ టౌన్ పోలీసులకు, 108 అంబులెన్స్ కు, సింగరేణి రెస్క్యూ టీంకు సమాచారం అందించారు. సింగరేణి రెస్క్యూ టీం తమ వద్ద ఉన్న గ్యాస్ కట్టర్లతో టిప్పర్ వాహనం ముందు భాగాన్ని తొలగించి డ్రైవర్ను క్లీనర్ ను కాపాడగలిగారు.

# అశ్వారావుపేటలో బీఆర్ఎస్ విజయాల వెనుక విభేదాల నీడ

**పనిచేసిన చోట గెలుపు.. నిర్లక్ష్యమైన చోట పరాజయం**



**అశ్వారావుపేట ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్) -** అశ్వారావుపేట మండలంలోని గ్రామ పంచాయితీ ఎన్నికల ఫలితాలు బీఆర్ఎస్ పార్టీకి ఊరటనిచ్చినప్పటికీ, అదే సమయంలో పార్టీ లోపలి విభేదాలు, నాయకత్వ లోపాలు బయటపెట్టినవిగా రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.అశ్వారావుపేట మండల వ్యాప్తంగా మెజారిటీ గ్రామ పంచాయితీలకు పోటీ చేసిన బీఆర్ఎస్, కొన్ని కీలక స్థానాల్లో గెలుపు సాధించినా, అన్ని చోట్ల సమాన ఫలితాలు రాకపోవడం వెనుక అంతర్గత రాజకీయాలే కారణమన్న చర్చ జోరుగా సాగుతోంది.ప్రత్యేకంగా చెప్పుకోవాల్సింది ఏమంటే, పార్టీ అధిష్టానం అప్పగించిన గ్రామ పంచాయితీలలో మెజారిటీ స్థానాలు గెలుచుకున్న ఘనత కాసాని చంద్ర మోహన్‌కే చెందుతుండనడంలో ఎలాంటి సందేహమూ లేదని అంటున్నారు.ఇది ఆయన వ్యక్తిగత ప్రచార సామర్థ్యాన్ని చూపించినంత మాత్రాన కాకుండా, పార్టీ లోపల పనిచేసే మరియు పనిచేయని నాయకత్వాల మధ్య తేడాను కూడా స్పష్టంగా చూపించింది.ఎన్నికల ప్రచారం సమయంలో కొంతమంది సీనియర్ నేతలు ప్రత్యక్షంగా రంగంలోకి దిగకపోవడం, ప్రచార బాధ్యతలను కేవలం కార్యకర్తల మీదే వదిలేయడం పార్టీ శ్రేణుల్లో అసంతృప్తికి దారి తీసిందని సమాచారం. కొన్ని పంచాయితీల్లో అభ్యర్థుల ఎంపికలో జరిగిన అంతర్గత ఒత్తిళ్లు, వర్గపోరులు బీఆర్ఎస్ ఓటుబ్యాంక్‌ను చీల్చాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.అయితే ఈ అంతర్గత విభేదాలను తన పరిధిలోని గ్రామాల్లో కాసాని చంద్ర మోహన్ సమర్థంగా ఎదుర్కొన్నారని పార్టీ వర్గాలే అంగీకరిస్తున్నాయి. వర్గాల మధ్య సమన్వయం, అసంతృప్త నేతలతో ప్రత్యక్ష చర్చలు, అవసరమైన చోట కఠిన నిర్ణయాలు తీసుకోవడం వల్ల ఆయనకు అప్పగించిన పంచాయితీల్లో పార్టీకి అనుకూల ఫలితాలు వచ్చాయని భావిస్తున్నారు.ఇంకా ముఖ్యంగా, కొన్ని గ్రామాల్లో ఒకే పార్టీకి చెందిన నేతలు బహిరంగంగానే పరస్పరం వ్యతిరేకంగా పనిచేశారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. దీని ప్రభావం ఫలితాల్లో స్పష్టంగా కనిపించిందన్న అభిప్రాయం ఉంది. పనిచేసిన చోట గెలుపు%%% వ్యక్తిగత అహంకారాలు ముందుకొచ్చిన చోట పరాజయం అనేది ఈ ఎన్నికల ప్రధాన లక్ష్యంగా మారింది.ఈ ఫలితాలు బీఆర్ఎస్ అధిష్టానానికి కూడా హెచ్చరికగా మారాయని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. మండల స్థాయిలో నాయకత్వ సమీకరణాలను పునఃసమీక్షించకపోతే, రాబోయే అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో ఇలాంటి విభేదాలు పార్టీకి మరింత నష్టం కలిగించే అవకాశం ఉందన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి.మొత్తానికి, అశ్వారావుపేట మండలంలో బీఆర్ఎస్ సాధించిన విజయాలు పార్టీ శక్తిని చాటినట్లే కనిపించినా, ఆ విజయాల వెనుక దాగి ఉన్న లోపలి విభేదాలను ఈ ఎన్నికలు బహిర్గతం చేశాయి. ఎవరు పనిచేస్తే పార్టీ ముందుకు సాగుతుందో, ఎవరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే పార్టీ వెనక్కి నడుస్తుందో అనే విషయాన్ని ఈ ఫలితాలు తేటతెల్లం చేశాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

# నేడు పదవి విరమణ ఉద్యోగుల పెన్షన్ బకాయిలపై సదస్సు

**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) -** రాష్ట్రంలో 2024 మార్చి నుండి పదవి విరమణ పొందిన ఉద్యోగులకు పదవి విరమణ బకాయిలు ఇప్పటివరకు ప్రభుత్వం నుండి అందక సుమారు 30 మంది పెన్షనర్లు మరణించారు. అయినప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నేరెత్తినట్లుగా ఎటువంటి స్పందన లేకుండా ఉంది. గతంలో ఎన్నడూ లేని విధంగా పెన్షనర్లు రోడ్డెక్కి తమ గోడును విన్నవించుకుంటున్నారు. ఈ పోరాటంలో భాగంగా రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈనెల 24 న రాష్ట్రవ్యాప్తంగా నిరాహార దీక్షలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ విషయమై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయిలో సర్వసభ్య సమావేశం గురువారం పెన్షనర్స్ భవన్ పాల్వంచనందు మధ్యాహ్నం రెండు గంటలకుఏర్పాటు చేయడం జరిగింది. కావున సభ్యులందరూ సకాలంలో హాజరుకావాలని అధ్యక్షులు గడ్డం ముత్యం, కమిటీ సభ్యులు కోరారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 16 డిసెంబర్ 2025

# సత్తుపల్లి మండల పరిధి గ్రామపంచాయతీ సర్పంచ్ లు



నరుకుళ్ళ రాజేశ్వరి 1383 అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలుపొందారు, మండలంలోని భారీ మెజారిటీగా రికార్డ్



Spl-5 దొడ్డా రాజేంద్రప్రసాద్ ( అమ్ములు) బేతుపల్లి



భీమిరెడ్డి అరుణ (రేజర్ల )



కాకర్ల రేవతి (గంగారం )



పొట్టా బాబురావు (చెరుకుపల్లి )



సిరికొండ వంశీ ( తాళ్లమడ )



ఒంటెద్దు వెంకటమ్మ ( రామానగరం, కాంగ్రెస్)



పాయం నాగేంద్రబాబు ( రుద్రాక్ష పల్లి, కాంగ్రెస్)



చాట్ల దుర్గ ( సదా శివుని పేట, కాంగ్రెస్)



తోటకూరి మదు (సిద్దారం)



వడ్డంగి రవీందర్(రేగళ్ళపాడు) బిఆర్ఎస్



అయినంపూడి శ్రీనివాసరావు (కొత్తూరు)



తేళ్ళూరి లక్ష్మి నారాయణపురం)



మందపాటి మౌనికారెడ్డి (రామగోవిందాపురం)



తోటకూరి అనూష (గౌరిగూడెం)



తోటచర్ల బానుప్రకాష్ (కిష్టాపురం)



పొదిలి మారేష్ (కాకర్లపల్లి)



Spl-7తాటి రాజేశ్వరి(యాతాలకుంట)



నరుకుళ్ళ రాజేశ్వరి. .(కిష్టారం )



ధరావత్ సునీత( పాకల గూడెం సర్పంచ్ )



బొడ్డు రోజాలక్ష్మి ( బుగ్గపాడు )

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి



**-జిల్లా కలెక్టర్‌ను కలిసిన టిడబ్ల్యూజేఎఫ్ (H-2843) ఖమ్మం జిల్లా నాయకులు**

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

ఖమ్మం జిల్లాలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ లక్ష్యంగా పనిచేస్తున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్ H-2843) ఖమ్మం జిల్లా నూతన కమిటీ సభ్యులు బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని మర్యాద పూర్వకంగా కలిశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి నేతృత్వంలో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కమిటీ నూతనంగా ఎన్నికైన విషయాన్ని తెలియజేస్తూ, జిల్లా కలెక్టర్ కి నియామక పత్రాన్ని అధికారికంగా అందజేశారు. అనంతరం ఖమ్మం జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు మంజూరు చేయడం, ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ పథకం అమలు, మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు తగిన ఎక్స్‌గ్రేషియా మంజూరు వంటి అంశాలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని, ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావాలంటే జర్నలిస్టులకు భద్రతతో పాటు సంక్షేమం కూడా అవసరమని తెలిపారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమైతే పాలన మరింత పారదర్శకంగా, ప్రజలకు మరింత చేరువగా మారుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. దీనికి స్పందించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జర్నలిస్టులు ప్రజలకు%-%ప్రభుత్వానికి మధ్య వారధులని పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, నిబంధనల మేరకు సాధ్యమైన పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాల్లో మీడియా సహకారం ఎల్లప్పుడూ అవసరమని ఆయన తెలిపారు. ఈ భేటీలో టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా సెక్రటరీ నానబాల రామకృష్ణ, కోశాధికారి అర్వపల్లి నగేష్, జిల్లా ఉపాధ్యక్షులు అంతోటి శ్రీనివాస్, మందడపు మనోహర్, వేల్పుల నాగేశ్వర రావు, (టీబీజేఏ) జిల్లా అధ్యక్షులు వీ. సామ్రాట్ గుప్తా, కార్యవర్గ సభ్యులు ఉపేంద్ర, శ్రీధర్, మధు, కే. నాగకృష్ణ, ఎం. కిరణ్, సీనియర్ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథపాలెం మండలం నూతన బిఆర్ యస్ సర్పంచ్,ఉప సర్పంచులను సన్మానించిన మాజీ మంత్రి పువ్వాడ..

**-రాబోయే ఎన్నికలకు సైతం సిద్ధంగా ఉండాలి..**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

మొదటి విడత జరిగిన స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించిన రఘునాథపాలెం మండలం బీఆర్ఎస్ సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులకు సన్మాన కార్యక్రమం మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తన క్యాంప్ కార్యాలయంలో నిర్వహించారు .నూతనంగా ఎన్నికైన 11 మంది బీఆర్ఎస్ సర్పంచులు,ఉప సర్పం చులు,వార్డ్ సభ్యులకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలియజేసారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసిన ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన వెనకాడకుండా ఎన్నికల్లో పోరాడిన ఒదుకు నాయకులు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.రాబోయే ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికలకు కూడా సిద్ధంగా ఉండాలని అందరు కలిసికట్టుగా పనిచేసి అత్యధిక స్థానాలు గెలుచుకోవాలని మీకు అండగా ఎళ్లవేళలా ఉంటానని ఎవరి బెదిరింపులకు బయపడొద్దని దైర్యం చెప్పారు.సన్మానించిన వారిలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్లు కొంటెముక్కల వెంకటేశ్వర్లు,తేజవత్ శంకర్,పొట్లపల్లి రమాదేవి,బానోతు సునీత,మాలోతు జ్యోతి,గుగులోతు మూర్తి,నునావత్ పెంట్యా,మాలోతు సుశీల,జర్పుల సౌందర్య,జర్పుల రవీందర్,భూక్యా సరిత ఉన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వీరునాయక్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్జెసి కృష్ణ,నగర అధ్యక్షులు పగడాల నాగరాజు,మాజీ వైస్ ఎంపీపీ గుత్తా రవి,మాజీ సర్పంచ్లు హరిప్రసాద్,మెంటం రామారావు,చెరుకూరి ప్రదీప్,నాయకులు మందడపు నరసింహారావు,మాధవరావు,పిన్ని కోటేశ్వరరావు,పొట్లపల్లి రాజా, తాత వెంకటేశ్వర్లు,కుతుంబాక నరేష్,యాస రామారావు, సైదులు, మోహన్ రావు,వెంకటప్పారావు,రవిప్రకాష్, భాస్కర్, పాల్గొన్నారు.



## కాపాకు సన్మానం:శెట్టి

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**



వి వెంకటాయపాలెం గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఘన విజయం సాధించిన కాపా ఆదినారాయణకు వారి గ్రామం వెళ్లి సత్కరించిన కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు శెట్టి రంగారావు.. ఈ సందర్భంగా శెట్టి మాట్లాడుతూ కాకలు దీరిన యోధుల మధ్య తిరిగిన ఘనుడిని ఆనాడే పోస్ట గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ఉన్నత విద్యావంతుడు కాపా ఆదినారాయణ అని తను రాజకీయ రంగంలో తను నమ్ముకున్న పార్టీని ప్రజలను వదలకుండా పనిచేయడం వలన గెలుపు తనకు వచ్చిందని అన్నారు .. రాజకీయ పదవులు మరియు ప్రజాప్రతినిధి పదవులు తనకు కొత్త కాదని అది అందరికి దక్కదని కాపా ఆదినారాయణ లాంటివారికి ఎప్పుడు దక్కుతాయని నూతన సర్పంచిగా కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన ఆదినారాయణకు గెలిపించిన ప్రజలకు అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో శెట్టి రంగారావుతో పాటు నాంపల్లి శంకరయ్య, నరసింహారావు, జంగాల శ్రీనివాసరావు మరియు గ్రామ నాయకులు వున్నారు

## క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను సందర్శించిన అడిషనల్ డీసీపీ అడ్మిన్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**





మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల జరుగుతున్న నేపథ్యంలో బుధవారం ఏన్కూర్ మండలంలోని పలు క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రామానుజం సందర్శించారు. తూటక్క లింగన్నపేట, కోదండరామ పురం, తిమ్మరావుపేట, సూర్యతాండ, గార్లవొడ్డు, అక్కినపురం తండా, రేపల్లె వాడ,భద్రు నాయక్ తండా క్రిటికల్ పోలింగ్ కేంద్రంలో బందోబస్త ఏర్పాట్లను పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో జరిగిన ఎన్నికలు అనంతరంఓట్ల లెక్కింపు సమయంలో ప్రతిఒక్కరు సమన్వయం పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని అన్నారు. శాంతియుత ఎన్నికల నిర్వహణకు అభ్యర్థులు, స్థానిక ప్రజలకు,రాజకీయ నాయకులు సహకారం అందించాలన్నారు. సెక్షన్ 163 %దీచీూా% యాక్ట్ అమల్లో ఉన్నందున ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని, నిబంధన అతిక్రమిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు.

## పెన్షనర్ల హక్కులను రక్షించుకుందాం

**- పెన్షనర్ల దినోత్సవ సభలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏం సుబ్బయ్య తాళ్లూరి వేణు-పిలుపు**





**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

డిసెంబర్ 2025:- జాతీయ పెన్షనర్స్ దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని ఖమ్మం నగరంలోని నాలుగు శాఖల ఆధ్వర్యంలో రోటరీ నగర్ లోని రాజరాజేశ్వరి దేవాలయ ఫంక్షన్ హాల్ లో పెన్షనర్స్ డే ను ఘనంగా నిర్వహించారు. రోటరీ దగ్గరికి యూనిట్ అధ్యక్షులు పి బసవరావు అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం సుబ్బయ్య తాళ్లూరి వేణు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షనర్ల హక్కులను హరిస్తూ వారిని అనేక రకాల ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. పెన్షనర్స్ డేకు మూలపురుషుడైన డిఎస్ నకార సాధించిపెట్టిన పెన్షన్ హక్కును రాను రాను లేకుండా చేస్తున్నారని. నకారా జరిపిన న్యాయ పోరాటాన్ని చేయవలసిన పరిస్థితి నేడు వచ్చిందని తెలిపారు. పెన్షన్ హక్కును కాపాడాలని 2025లో పార్లమెంటు ఆమోదించిన ఫైనాన్స్ బిల్లును రద్దుచేసి పెన్షనర్ల ఆర్థిక ప్రయోజనాలను దెబ్బతీయవొద్దని ఖమ్మం జిల్లా కలెక్టర్ ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర ఆర్థిక శాఖ మాత్యులు నిర్మలా సీతారామన్ . మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లకు పెన్షనర్ల సమస్యలతో కూడిన వినతి పత్రాలను జిల్లా కలెక్టర్ ద్వారా నేడు పంపించడం జరిగింది. పెన్షనర్స్ డే ను ఆనందంగా జరుపుకోవాలని పెన్షనర్లు నేడు ఆందోళనలతో వినతి పత్రాలను పంపించడం జరిగింది. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షనర్ల హక్కుల రక్షణ చర్యలను చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం సీనియర్ పెన్షనర్ళ్ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆర్ వెంకట్ నారాయణ ఎస్ పూర్ణచంద్రరావు సాంబశివరావు దుర్గాదేవి జనార్ధన్ జానయ్య కాజా మొయినుద్దీన్ తో పాటు నగర శాఖల బాధ్యులు బసవరావు వెంకటేశ్వరరావు ఆదినారాయణ నాగేశ్వరరావు సిహెచ్ బాబు దొడ్డ రమేష్ మూర్తి తదితరులు పాల్గొన్నారు. సీనియర్ పెన్షనర్స్ వీరాచారి హాజీ పాషా షరాబంది సుదర్శన్ సీతారాం రెడ్డి పంచాక్షరి తదితరులను సన్మానించారు.

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన నూతన సర్పంచులు

**-శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొంగిలేటి**



**వైరా రూరల్(సూర్య న్యూస్):-** తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని బుధవారం ఖమ్మంలో క్యాంపు కార్యాలయం నందు వైరా మండలంలో నూతనంగా ఎంపికైన సర్పంచులు తెలంగాణ రాష్ట్ర మార్క్ ఫైడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ తో కలిసి మర్యాదపూర్వక కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా గెలిచిన సర్పంచ్ లకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుభాకాంక్షలు తెలిపి శాలువా కప్పి సన్మానించారు .ఈ కార్యక్రమంలో తాటిపూడి సర్పంచ్ జవ్వాజి అశ్విని నాగరాజు ,విపాలమడక సర్పంచ్ మేడ హేమ చక్రపాణి సంపత్ ,కోష్టాల సర్పంచ్ మంచాల విజయలక్ష్మి, స్టేజి పినపాక సర్పంచ్ తన్నీరు కృష్ణారావు, మునలమడుగు సర్పంచ్ తరడకమాల నాగార్జున్, కొండకుడిమ సర్పంచ్ జెర్రిపోతుల వినోద్ కుమార్ ,ఖానాపురం సర్పంచ్ భూక్య బాలాజీ ,వల్లపురం సర్పంచ్ మన్నెం హనుమంతరావు, పాలడుగు సర్పంచ్ గద్దల నరసింహారావు , లింగన్నపాలెం సర్పంచ్ చెంగాల పరశురాం మంత్రి పొంగలిడి శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైరా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బోళ్ళ గంగారావు, ధర్నా రాజశేఖర్ ,మిట్టపల్లి నాగి, నర్వనేని అశోక్, కొరివి నరసింహారావు, చింతనిప్పు శ్రీను, జవ్వాజి నాగరాజు, పొట్టపల్లి శ్రీను ,వేల్పుల రామారావు ,శీలం శ్రీనివాసరెడ్డి, ఈలప్రోలు వెంకటప్పయ్య ,షేక్ రహీం తదితరులు పాల్గొన్నారు

# క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో బందోబస్త్ పర్యవేక్షించిన అడిషనల్ డీసీపీ లా-అర్డర్







**ఖమ్మం (సూర్య బ్యూరో):** మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల జరుగుతున్న నేపథ్యంలో బుధవారం కల్లూరు, తల్లాడ, వియం బంజారా మండలంలోని పలు సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను అడిషనల్ డీసీపీ లా%�”%అర్డర్ ప్రసాద్ రావు సందర్శించారు. కల్లూరు మండలంలోని లింగాల, చెన్నూరు, పెద్ద కోరుకొండి, తాళ్లూరు, చిన్నకోరుకొండి తల్లాడలోని పినపాక, వియం బంజారా పోలింగ్ స్టేషన్ను సందర్శించిన అడిషనల్ డీసీపీ పోలింగ్ కేంద్రంలో పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో జరిగిన ఎన్నికల సందర్భంగా అనంతరం జరిగే ఓట్ల లెక్కింపు ప్రక్రియ సమయంలో ప్రతిఒక్కరు సమన్వయం పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని అన్నారు. శాంతియుత ఎన్నికల నిర్వహణకు అభ్యర్థులు, స్థానిక ప్రజలకు,రాజకీయ నాయకులు సహకారం అందించాలన్నారు.సెక్షన్ 163 %దీసీూ% యాక్ట్ అమల్లో ఉన్నందున ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని, నిబంధన అతిక్రమిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు.

# అభిమానం ఫస్ట్ అధికారం నెక్స్ట్

**-బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి పట్టం కట్టిన గ్రామ ప్రజలు**



**కల్లూరు సూర్య న్యూస్ డిసెంబర్ 17 :** మండల పరిధి ఎర్రబోయినపల్లి గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఎం పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పోట్రు శ్రీనివాసరావు అఖండ మెజారిటీతో ప్రజలు స్వాగతించారు అనంతరం శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ గతంలో కూడా ఈ గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ హవానే కొనసాగిందని అదే రీతిగా నన్ను గ్రామపంచాయతీ ఎన్నికల్లో గ్రామ ఓటర్లందరూ కూడా స్పష్టమైన మెజారిటీతో గెలిపించాలని తన ఆనందాన్ని చాటుకున్నారు అధికార పార్టీ నాయకులు నామీద ఎన్నో చెడు ప్రచారాలు చేసినా కూడా ప్రజలు వారికి పూర్తిగా బుద్ధి చెప్పారని ఆయన అన్నారు అంతేకాకుండా నాకు ఈ గ్రామానికి సేవ చేసే అవకాశాన్ని కల్పించిన గ్రామ ప్రజలందరికీ పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అంతేకాకుండా నా విజయానికి కృషి చేసిన సిపిఎం పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు పేరుపేరునా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు గ్రామంలో శ్రీనివాసరావు విజయం పట్ల సంతోషకరమైన వాతావరణం నెలకొని ఉంది

# లింగాల గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీదే హవా



**కల్లూరు సూర్య న్యూస్ డిసెంబర్ 17 :** మండల పరిధి లింగాల గ్రామంలో సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆదేశాల మేరకు గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు దేవరపల్లి నాగప్రసాద్ పట్టాభి సారధ్యంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సిపిఎం పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వేము కృష్ణ ఘన విజయం సాధించారు అనంతరం కృష్ణ సీ పి యం పార్టీ నాయకులకు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులకు గ్రామ ప్రతి ఓటరుకు పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ బలపరిచిన నాయకులు కార్యకర్తలు అభిమానులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు .

# సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లలో బందోబస్త్ పర్యవేక్షించిన

**కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):** మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల జరుగుతున్న నేపథ్యంలో బుధవారం సత్తుపల్లి మండలంలోని పలు సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ సందర్శించారు. తంబూర్ గ్రామ ంలోని క్రిటికల్ పోలింగ్ కేంద్రంలో పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో జరిగిన ఎన్నికల సందర్భంగా అనంతరం జరిగేఓట్ల లెక్కింపు ప్రక్రియ సమయంలో ప్రతిఒక్కరు సమన్వయం పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని అన్నారు. శాంతియుత ఎన్నికల నిర్వహణకు అభ్యర్థులు, స్థానిక ప్రజలకు,రాజకీయ నాయకులు సహకారం అందించాలన్నారు.సెక్షన్ 163 %దీసీూ% యాక్ట్ అమల్లో ఉన్నందున ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని, నిబంధన అతిక్రమిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు.

# విశ్వబ్రాహ్మణ ఖమ్మం నియోజకవర్గ సభకు తరలిరండి



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్** రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చల పద్మాచారి 21న జరగనున్న తెలంగాణ వమ్మం నియోజకవర్గం సమావేశానికి అధిక సంఖ్యలో విశ్వకర్మ, విశ్వబ్రాహ్మణులు తరలిరావాలని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చల పద్మాచారి పిలుపుని చ్చారు. ఖమ్మం నగరం పాండురంగా పురంలోని కేఆర్ఆర్ ఫంక్షన్ హాల్లో ఉదయం 10 గంటలకు సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో విశ్వబ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు భవిష్యత్ కార్యాచరణ రూపొందించి విశ్వబ్రాహ్మణులకు అందాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వారి న్యాయమైన హక్కులను సాధించుకునేందుకు పోరాడుతామన్నారు. కులవృత్తినే నమ్ముకొని సరైన ఉపాధి అవకాశాలు లేక ఎందరో విశ్వబ్రాహ్మణులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల జీవన ప్రమాణాలకు కావలసిన అన్ని పరికరాలు తయారు చేసి పంచాయతీ నుండి పార్లమెంటు వరకు విశ్వబ్రాహ్మణులు చేసిన కుర్చీలలో కూర్చొని పరిపాలన సాగిస్తున్న అన్ని రాజకీయ పార్టీలు విశ్వబ్రాహ్మణ అభివృద్ధిని ఆలోచించకుండా ఉండటం దురదృష్టకరమన్నారు. ఐక్యంగా ఉద్యమించి పాలకులపై ఒత్తిడి పెంచి ప్రభుత్వము నుండి రావలసిన రాయితీలను పొందాలని అన్నారు. అన్ని నియోజకవర్గాల్లో సభలు సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని ఇందులో భాగంగా ఖమ్మం నియోజకవర్గ సమావేశం నిర్వహించి అవసరం మేరకు నూతన కమిటీలను వేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సమావేశానికి అనేకమంది హాజరవుతారని వారి సూచనలు, సలహాలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని, ప్రతి ఒక్కరు ఈ సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# తల్లిపై కూతురు విజయం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....** పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా తల్లి పై కూతురు విజయం సాధించింది. పెనుబల్లి మండలం పెనుబల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థులుగా బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి కూతురు బానోత్ పాప కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తల్లి తేజావత్ సామ్రాజ్యంపై విజయం సాధించింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయారు.

# వైరా సమీకృత మార్కెట్‌కి మోక్షం ఎప్పుడు.!

**-మూడేళ్లు గడిచిన పూర్తికాని మార్కెట్..**
**-చిరు వ్యాపారులను హరిత ప్రాంగణంలో కుక్కిన వైనం..**



**వైరా సూర్య ఆర్సీ ః-**
వైరాలో వెజ్, నాన్ వెజ్ వ్యాపారులకు సమీకృత మార్కెట్ శాశ్వత కట్టడాన్ని నిర్మించి ఇస్తామని ఆర్భాటంగా అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం పాత మార్కెట్ ని ఖాళీ చేయించి చిరు వ్యాపారులను హరిత ప్రాంగణంలోకి తోలారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఎదురుగా ఉన్న సివిల్ సప్లై గోడాముని పడగొట్టి నాలుగున్నర కోట్ల టెండర్తో గుత్తేదారుకి మార్కెట్ కట్టడాల పనులు అప్పగించడం జరిగింది. అతను రెండు కోట్లు ఖర్చు చేసి స్లాప్ లెవల్ వరకు నిర్మించారు. ఇప్పటివరకు ప్రభుత్వం నుండి 90 లక్షలు నిధులు మాత్రమే మంజూరు చేయడంతో, గుత్తేదారు తాను ఖర్చుపెట్టిన మొత్తాన్ని చెల్లిస్తేనే మిగతా పనులు పూర్తి చేస్తానని మొండికేయడంతో నిర్మాణ పనులు మధ్యలోనే ఆగిపోయాయి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు పూర్తయిన ఇప్పటికీ సమీకృత మార్కెట్ ని పూర్తి చేయడంలో విఫలమయ్యారు. ఈ నేపథ్యంలో నవంబర్ 17, 18 జాగృతి



జనం బాట కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా పర్యటనకు వచ్చిన జాగృతి అధ్యక్షురాలు మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత, సమస్యలను తెలుసుకుంటూ, వైరాలో నిలిచిపోయిన సమీకృత మార్కెట్ గురించి తెలుసుకున్నారు. కట్టడాలను పరిశీలించి, వ్యాపార బాధితులను కలసి సమస్యలు విన్నారు. మహిళావ్యాపారులు ఆమెను చుట్టుముట్టి ప్రభుత్వంతో మాట్లాడి త్వరగా మార్కెట్ పూర్తి చేయించాలని కవితను వేడుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు గౌరవరపు జగదీష్ ఏర్పాటుచేసిన సదస్సులో మాట్లాడుతూ, మూడేళ్లుగా మార్కెట్ ని నిర్మించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని మండిపడ్డారు. చిరు వ్యాపారులను రోడ్డున పడేశారని, త్వరగా మార్కెట్ ని పూర్తి చేయాలని ప్రభుత్వానికి సూచించారు.

ఎమ్మెల్యే చొరవ తీసుకొని త్వరతగతిన నిధులు తీసుకొచ్చి పూర్తి చేసి, చిరువ్యాపారులకు అందించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికికవిత ఫిర్యాదు చేసినట్టు తెలిసింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి త్వరగా మార్కెట్ ని పూర్తి చేయాలని వ్యాపారులు ప్రజలు కోరుతున్నారు.

# కిష్టారం గ్రామ సర్పంచ్‌గా నరుకుళ్ళ రాజేశ్వరి ఘనవిజయం

**- మండలంలోని భారీ మెజారిటీగా రికార్డ్.**
**-గ్రామంలో వెల్లివిరిసిన ఆనందోత్సవాలు.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన తెలంగాణ మూడవ విడత పంచాయతీ ఎన్నికలలో కిష్టారం గ్రామ సర్పంచ్ గా నరుకుళ్ళ రాజేశ్వరి 1383 అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ప్రశాంత వాతావరణంలో జరిగిన ఎన్నికలలో గ్రామస్తులు పూర్తి అవగాహనతో రాజేశ్వరి ఎన్నికల గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించారు. రాజేశ్వరి సాధించిన ఓట్ల మెజారిటీ మండలంలోని ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశమైంది, గతంలో జరిగిన పంచాయితీ ఎన్నికల మెజారిటీలతో పోలిస్తే రాజేశ్వరిని వరించిన మెజారిటీ రికార్డు స్థాయి మెజారిటీగా రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రాజేశ్వరికి ప్రత్యర్థులుగా నిలబడిన అభ్యర్థులకు గౌరవప్రదమైన ఓట్లు రాకపోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యారు. కిష్టారం గ్రామ సర్పంచ్ రాజేశ్వరి గెలుపును పురస్కరించుకొని గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సర్పంచ్ నరుకుళ్ళ రాజేశ్వరి, అప్పారావు మాట్లాడుతూ తనకు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. గెలుపుతో విశ్రమించకుండా గ్రామస్తులు తనపై ఉంచిన బాధ్యతను భక్తిశ్రద్ధలతో నెరవేరుస్తానని, గ్రామ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ విజయోత్సవంలో గ్రామ పెద్దలు ఉడతనేని అప్పారావు, నరుకుళ్ళ అప్పారావు, రావి నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ ములకలపాటి విష్ణువర్ధన్, మాజీ ఉపసర్పంచ్ కొలపనేని ధనంజయ్, కాంగ్రెస్ యువ నాయకులు నరుకుళ్ళ రవి, గుడ్లూరి రవి, మాజీ సర్పంచ్ రేణుక ఈశ్వర్, భద్రం, మారోజు నాగేశ్వరరావు, మారోజు శ్రీను, వార్డు మెంబర్లు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏదులాపురం మున్సిపల్ కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

**. మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:** ఏదులాపురం మున్సిపల్ కార్మికుల సంక్షేమం, ఆరోగ్య భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందని ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని బైపాస్ రోడ్ లోని టి సి వి ఫంక్షన్ హాల్ లో మున్సిపల్ కార్మికులు, ఆయా విభాగాల అధిపతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన కమిషనర్ కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలో 186 మంది పారిశుధ్య కార్మికులు నిత్యం సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. అయితే కార్మికుల ఆరోగ్య భద్రతకుగాను ఈఎస్ఐ సౌకర్యం అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. తద్వారా ఈఎస్ఐ హాస్పిటల్ తో పాటు ఇతర కార్పొరేట్ హాస్పిటల్స్‌లో నగదు రహిత సేవలు పొందవచ్చన్నారు. ఈ సౌకర్యాన్ని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అదేవిధంగా కార్మికుల ఆర్థిక భద్రత నిమిత్తం పీఎఫ్ సౌకర్యం సైతం అందుబాటులోకి వచ్చిందన్నారు. కార్మికులు స్వచ్ఛ సర్వేక్షణలో భాగంగా పారిశుధ్య చెత్త సేకరణ విధుల్లో మెరుగైన సేవలను అందించాలని సూచించారు. ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడంలో అధికారులతో పాటు కార్మికుల పాత్ర చాలా కీలకమన్నారు. ఇంటి పన్నులు 100కు 100 శాతం వసూలు చేస్తేనే వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఆ దిశగా సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వీధిలో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయడం జరిగిందని, సుందర మున్సిపాలిటీ ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేసినట్లు తెలిపారు. కార్మికులు, అధికారులు సమన్వయంతో మెలిగి మున్సిపల్ పరిధిలోని ప్రజలకు మెరుగైన, నాణ్యమైన సేవలు అందించాలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు శ్రీధర్ రెడ్డి, ఉమా, శ్రీనివాస్, కిరణ్, ఇంజినీరింగ్, రెవెన్యూ, అకౌంట్స్ విభాగానికి సంబంధించిన సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దకొరుకొండి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నాగమనిదే హవా



**కల్లూరు సూర్య న్యూస్ డిసెంబర్ 17 :**
పెద్ద కోరుకొండి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా తలపడిన దేవవరపు నాగమణి ఈ ఎన్నికల్లో తన సత్తాను చాటుకున్నారు ప్రతి గ్రామంలో ప్రతి ఓటరు కూడా నాగమణిని స్వాగతించారని ఆమె తన ఆనందాన్ని వ్యక్తం చేశారు అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ నా విజయానికి తోడ్పాటు అయిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఇది నా విజయం కాదని ఈ విజయం గ్రామ ప్రజలదేనని ఆమె అన్నారు అంతే కాకుండా మంత్రి పొంగులేటి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అనంతరం గ్రామానికి సేవచేసే అవకాశాన్ని గ్రామ ప్రజలు కల్పించారని నాకు ఇచ్చిన అవకాశాన్ని తూచా తప్పకుండా నెరవేరుస్తానని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో దేవరపు సత్యనారాయణ దేవవరపు అభిలాష్ మర్సకట్ల బాలరాజు అభిలాష్ అనుచరులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# గ్రామానికి సేవ చేసే అవకాశాన్ని కల్పించారు

**-బి ఆర్ ఎస్ పార్టీ మహిళా విజేత కట్టా ధనమ్మ**



**కల్లూరు సూర్య న్యూస్ డిసెంబర్ 17 :**
మండల పరిధి పోచారం గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మహిళా అభ్యర్థి మాజీ జడ్పిటిసి సభ్యులు కట్టా అజయ్ కుమార్ సతీమణి కట్టా ధనమ్మ ఘన విజయాన్ని సాధించారు అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామానికి సేవ చేసే అవకాశాన్ని గ్రామ ప్రజలు కల్పించారని పోచవరం గ్రామ ప్రజలకు పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అందులో భాగంగా తాళ్లూరు వెంకటాపురం సీ పి యం పార్టీ బలపరచిన బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి నాయుడు వెంకటకృష్ణ, మర్లపాడు బి ఆర్ ఎస్ చిన్నకోరుకొండి కాంగ్రెస్ వెన్నవల్లి బి ఆర్ ఎస్ పెద్దకొరుకోండి స్వతంత్ర అభ్యర్థి (పొంగులేటి ప్రధాన అనుచరురాలు) దేవవరపు నాగమణి చెన్నూరు కాంగ్రెస్ యర్రబోయినపల్లి బి ఆర్ ఎస్,లింగాల బి ఆర్ ఎస్ వై ఎన్ పురం బి ఆర్ ఎస్ ముచ్చవరం కాంగ్రెస్ ఓబులారావు బంజరు కాంగ్రెస్ అభ్యర్థులు ఎన్నికయ్యారు

# ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి మీనాక్షి నటరాజన్ ని మర్యాదపూర్వకంగా కలిసారు

**-ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్.**
**-హఫీజుద్దీన్ మరియు భూక్యా సురేష్ నాయక్..**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**
హైదరాబాద్ లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజ ని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ హఫీజుద్దీన్ మరియు భూక్యా సురేష్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు..ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాల గురించి అడిగి తెలుసుకున్నారు.అదే విధంగా పార్టీ కార్యక్రమాలు గురించి అడిగారు..కాంగ్రెస్ పార్టీ కమిటీ లు వెంటనే పూర్తి చేయాలని వారు కోరారు..నామినేటెడ్ పదవులు వెంటనే పూర్తి చేసినట్లైతే కార్యకర్తలకు న్యాయం జరుగుతుందని వారు తెలియజేశారు.వారితో పాటు టీపీసీసి రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ బెల్లంకొండ. శరత్, ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి. వెంకన్న, భద్ర చారి పాల్గొన్నారు

# మంత్రి పొంగులేటికి టీడబ్ల్యూజేఎఫ్ ఆహ్వానం

**- 20న ఖమ్మం జిల్లా 3వ మహాసభలకు కచ్చితంగా హాజరవుతానని హామీ**

**-ఆహ్వానపత్రికను అందజేసిన టీడబ్ల్యూజేఎఫ్ బృందం**

**-మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కు సైతం ఆహ్వానపత్రిక**

**కూసుమంచి : -సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్ లో 20వ తేదీ శనివారం నిర్వహించే యూనియన్ జిల్లా మహాసభలకు కచ్చితంగా హాజరవుతానని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంఘం నేతలకు హామీనిచ్చారు. కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యూనియన్ నేతలు మంత్రికి బుధవారం ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఆహ్వాన పత్రికలో భాగంగా పేర్కొన్న జర్నలిస్టుల డిమాండ్లను పరిశీలించారు. అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రులలో జర్నలిస్టుల కుటుంబాలకు పూర్తి స్థాయి ఉచిత వైద్యం అందించాలని. అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని, జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు, కార్పొరేటు విద్యాసంస్థల్లో ఉచిత విద్య అందించాలని, రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని... ఇలా పలు రకాల డిమాండ్లను టీడబ్ల్యూజేఎఫ్ ఆహ్వానపత్రికలో పొందుపరిచింది. వీటిపై మహాసభల సందర్భంగా స్పష్టమైన ప్రకటన చేయాలని టీడబ్ల్యూజేఎఫ్ బృందం కోరింది. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారు. మంత్రిని



ఆహ్వానించిన యూనియన్ బృందంలో జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు జి. వెంకటేశ్వర్లు, నాయకులు దువ్వా సాగర్, కూరాకుల గోపీ, మధుప్రియ, జానీపాష, పెంద్ర అంజయ్య, వీ6 కర్ణ, ఇమ్మడి సంతోష్ తదితరులు ఉన్నారు.

# 25 ఏళ్ల తరువాత మంగాపురం కాంగ్రెస్ కైవసం

**-రెండు పర్యాయాలు బీఆర్ఎస్...కూటమి మూడు పర్యాయాలు**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



పంచాయతీ లో పాగా వేసేందుకు కాంగ్రెస్ గత 25 ఏళ్ల నుంచి ఎదురు చూస్తున్నారు.ఎట్టకేలకు 25 ఏళ్ల తరువాత వారి కల నెరవేరింది.జిల్లాలోనే అతి పెద్దదైన మంగాపురం తండా ను కాంగ్రెస్ కైవసం చేసుకుంది...ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని మంగాపురంతండా గత 25 ఏళ్ల గా కూటమి మూడు పర్యాయాలు, రెండు పర్యాయాలు బీఆర్ఎస్ విజయం సాధించారు.గత 25 ఏళ్లగా కాంగ్రెస్ పంచాయతీ ని కైవసం చేసుకోవాలని ప్రతీ ఎన్నికలలో పోటీ చేస్తుంది.వివిధ కారణాల వలన కాంగ్రెస్ ఓటమి చూస్తుంది.కానీ ఈ ఎన్నికను రాష్ట్ర రెవిన్యూ, గృహా నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి ఎన్నికలలో తీసుకోవాల్సిన జాగ్రత్తగా వివరించి ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేసి 25 ఏళ్ల కోటను కూల్స్ వేసి... కాంగ్రెస్ విజయం సాధించారు. తాజాగా జరిగిన ఎన్నికల్లో తాజా మాజీ సర్పంచ్ భూక్య సుధాకర్ సతీమణి విజయ ను బరిలో దింపారు. కాంగ్రెస్ అభ్యర్థిగా ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జైరాబాద్ రాధాకృష్ణమూర్తి సతీమణి అశోక్ రాణి లు తలబడ్డారు. పంచాయతీ పోర్లో కాంగ్రెస్ అభ్యర్థి అశోక రాణి 139 ఓట్ల మెజార్టీ సాధించారు. స్థానిక నాయకులు సమన్వయంగా పనిచేసే 25 ఏళ్ల కోట పై జండా ఎగరవే యడంతో స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు ఆనందంకు హద్దులు లేవు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ అశోక రాణి మాటా ్లడుతూ... తన గెలుపు కోసం 6 నిమిషాలు శ్రమించిన ప్రతి కార్యకర్త ముఖ్యంగా మంత్రి శ్రీనివాసరెడ్డి దయాకర్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు.

# చెన్నూరు గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దే పై చేయి

**-ఓటర్లకు శుభాకాంక్షలు తెలిపిన మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు**



**కల్లూరు సూర్య న్యూస్ డిసెంబర్ 17 :** మండల పరిధి చెన్నూరు రావికంపాడు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సిపిఎం పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జినుగు శ్రీనివాసరావు ఘన విజయాలు సాధించారు అనంతరం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చెన్నూరు సొసైటీ అధ్యక్షులు పాలెపు రామారావు మీడియాతో మాట్లాడుతూ సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య చొరవతో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో చెన్నూరు అభివృద్ధి పథంలో ఉంచిన ఘనత బిఆర్ఎస్ పార్టీ దేనిని అట్టి అభివృద్ధిని చూసి మరల బి.ఆర్.ఎస్ పార్టీకి అవకాశం కల్పించారని చెన్నూరు గ్రామ పంచాయతీ ప్రతి ఓటరుకు రామారావు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాలెపు అనుచరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఉపాధి హామీ పథకాన్ని లేకుండా చేయటమే బీజేపీ లక్ష్యం...

**-పేదల పొట్టలు కొట్టి,పెద్దల జేబులు నింపుతున్న బిజెపి...**

**-వ్యకాస రాష్ట్ర నాయకులు యర్రా శ్రీనివాస్**

**ఖమ్మం రురల్ సూర్య మేజర్ న్యూస్:**





ఖమ్మం రూరల్ఉపాధి హామీ పథకాన్ని లేకుండా చేయటమే బిజెపి లక్ష్యమని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు యర్రా శ్రీనివాసరావు అన్నారు.మండలంలోని ఎంవీ.పాలెం, కాచిరాజు గూడెం గ్రామాల్లో ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చడానికి బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఆయా గ్రామ శాఖల ఆధ్వర్యంలో బుధవారం నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ...వామపక్షాల కృషితో 2004లో ఉపాధి హామీ చట్టం తీసుకువచ్చారని,ఆ చట్టంతో దేశంలో కోట్ల మంది మూడు పూటలా భోజనం చేస్తున్నారని అటువంటి పథకాన్ని లేకుండా చేయడమే ధ్యేయంగా బీజేపీ పని చేస్తుందన్నారు.అంబానీ,ఆదాని వంటి సంపన్నులకు ఈ దేశ సంపదను అప్పనంగా దోచిపెడుతూ నిత్యవసర ధరలు పెంచుతూ పేదల నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. దేశంలోని లౌకిక శక్తులందరూ ఏకమై మతోన్మాది బిజెపికి బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు పొన్నెకంటి సంగయ్య, వడ్లమూడి నాగేశ్వరరావు,ఉరడీ సుదర్శన్ రెడ్డి,ప్రతాపనేని వెంకటేశ్వర్లు,పొన్నం వెంకట రమణ,పగిడిపల్లి ఉపేందర్,పెండ్యాల సుమతీ,నందిగామ కృష్ణ,పొన్నం భాస్కరరావు,ఆంటోనీ,కుమ్మరికుంట్ల శ్రీనివాసరావు,పొన్నం మురళి,ఏలూరు నాగేశ్వరరావు,చాంద్ పాషా,షేక్ సైదులు,అయితనబోయిన కోటయ్య,కూసు వెంకటేశ్వర్లు,షేక్ సైదాబీ,యల్ది లక్ష్మాద్రి,కొండ రవి,పాపా చారి,గోగుల నాగరాజు,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో హస్తం హవా..

**- కాంగ్రెస్ నుంచి 12 మందిసర్పపంచ్ లు..**

**- కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులు 4గురు..,- బీఆర్ఎస్ 5గురు..**

**- బారీ మెజారిటీ సాధించిన దొడ్డా అమ్ములు,నరుకుళ్ళ రాజేశ్వరి**

**ఖమ్మం బ్యూరో /సత్తుపల్లి ,సూర్య మేజర్ న్యూస్**

సత్తుపల్లి మండలంలో మొత్తం 21 పంచాయతీలు కాగా మూడు ఏకగ్రీవం కాగా బుధవారం 18 పంచాయితీలకు ఎన్నికలు జరిగాయి.. వారి వివరాలు ఈ విధంగా ఉన్నాయి.. కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు 12 మంది కాగా కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులు 4గురు, బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు 5గురు విజయం సాధించారు... వాళ్ల వివరాలు ఈ విధంగా ఉన్నాయి..

గంగారం (కాకర్ల రేవతి, కాంగ్రెస్) తుంబూరు ( కూసంపూడి వీరబాబు, కాంగ్రెస్ రెబల్ ), కాకర్లపల్లి (పొదిలి మారేష్, కాంగ్రెస్ రెబల్), కిష్టారం (నరుకుళ్ళ రాజేశ్వరి, కాంగ్రెస్) బుగ్గపాడు (బొడ్డు రోజాలక్ష్మి బీఆర్ ఎస్,), పాకలగూడెం (ధారావత్ సునీత, కాంగ్రెస్), రేజర్ల (భీమిరెడ్డి అరుణ, కాంగ్రెస్), సదాశివుని పేట( చాట్ల దుర్గ, కాంగ్రెస్ ), గౌరీగూడెం ( అయినంపూడి శ్రీనివాసరావు కాంగ్రెస్), నారాయణపురం (తెల్లూరి లక్ష్మి,), కొత్తూరు (కోటా కృష్ణ, కాంగ్రెస్), సిద్ధారం (తోటకూర మధు, బీఆర్ఎస్), తాళ్ళమడ (సిరికొండ వంశీ బీఅర్ఎస్), బేతుపల్లి( దొడ్డా రాజేంద్రప్రసాద్, కాంగ్రెస్ రెబల్ ), కిష్టాపురం ( తోటచర్ల బానుప్రకాష్, బిఆర్ఎస్), రుద్రాక్షపల్లి ( పాయం నాగేంద్రబాబు, కాంగ్రెస్ ), ౧-యాతాలకుంట (తాటి ఈశ్వరి,కాంగ్రేస్), రేగళ్ళపాడు ( వడ్డంగి రవీంద్ర , బీఆర్ఎస్,), రామ గోవిందాపురం ( మందపాటి మౌనిక రెడ్డి, కాంగ్రెస్), చెరుకుపల్లి (పొట్టా బాబురావు, కాంగ్రెస్ రెబల్ ), రామానగరం, (ఒంటెద్దు వెంకటమ్మ కాంగ్రెస్ ), గౌరి గూడెం( తోటకూరి అనూష, కాంగ్రెస్) ఎన్నికయ్యారు.. మండలంలోని తుంబూరు, బేతుపల్లి, గంగారం, కాకర్లపల్లి పంచాయతీల్లో కాంగ్రెస్, కాంగ్రెస్ రెబల్ నడుమ హోరాహోరీగా పోరు నడిచింది... విజేతలకు లభించిన ఓట్ల వివరాలు తెలియాల్సి ఉంది..

# శ్రీ చైతన్య విద్యాసంస్థలు దేశానికి తలమానికం






సూర్య ప్రతినిధి ఖమ్మం

జాతీయస్థాయి రీజనల్ మ్యాథమెటిక్స్ ఒలింపియాడ్ పరీక్షలో సత్తా చాటిన శ్రీ చైతన్య ఒలింపియాడ్ విద్యార్థిఇటీవల నవంబర్ 16 న హైదరాబాద్ నారాయణమ్మ ఇంజనీరింగ్ కాలేజీ నందు జాతీయ స్థాయిలో నిర్వహించిన రీజినల్ మాథెమాటిక్స్ ఒలింపియాడ్ అర్హత పరీక్షలో స్థానిక మమత హాస్పిటల్ రోడ్ నందు గల శ్రీ చైతన్య ఒలింపియాడ్ పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న సి. ఓ ఐ. పి. ఎల్ విభాగానికి చెందిన టీ. కౌశిక్ రెడ్డి అర్హత సాధించి, తదుపరి జాతీయ స్థాయిలో నిర్వహించబోవు ఇండియన్ నేషనల్ మాథెమాటిక్స్ ఒలింపియాడ్‌లి పరీక్షకు ఎంపిక య్యారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో తెలంగాణ శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ తెలంగాణకే తలమానికంగా మారిన తమ విద్యాసంస్థలనుండి విద్యార్థులు జాతీయ స్థాయిలో నిర్వహించిన ఐ. యన్. ఎం. ఒ. పరీక్షకు పరీక్షకు అర్హత సాధించడం గర్వకారణవ న్నారు. 250 విద్యార్థులు ఆరంబో పరీక్ష రాయిగా 35 మంది విద్యార్థులు మాత్రమే ఈ అర్హత సాధించారు. వీరిలో 8 మంది విద్యార్థులు తెలంగాణ శ్రీ చైతన్య విద్యా సంస్థకు చెందిన అభినందనీయం.

తెలంగాణ రాష్ట్రంలో మరెవ్వరూ సాధించని ఘనవిజయాన్ని సాధించి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో తమ విద్యార్థులు నిలిచారని వారు తెలిపారు. విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ కేవలం ఒక చదువులోనే కాకుండా జాతీయస్థాయిలో వివిధ రకాల పోటీ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేసేలా తాము రూపొందిస్తున్న ప్రణాళిక మరియు ఏ ఇతర విద్యాసంస్థలలో లేదన్నారు. ఇంతటి ఘనవిజయాన్ని సాధించేందుకు కృషి చేసిన పాఠశాల ప్రిన్సిపల్ టీ ఎల్ యన్ శర్మ, సి. ఓ. ఐ .పీ .ఎల్ ఇంచార్జ్ హరినాద్ రెడ్డి, గణిత ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డీ.జి.ఎం. చేతన్ మాదుర్, కోఆర్డినేటర్ కృష్ణారావు, వైస్ ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి, డీన్స్ కే.వీ.ఆర్. ఐపీఎల్ ఇంచార్జ్ ఎం. సత్యనారాయణ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.







## ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ ని అభినందించిన మంత్రి పొంగులేటి



తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్:-

తిరునయపాలెం మండల పరిధిలోని ఎర్రగడ్డ గ్రామ సర్పంచ్ నల్లమల్ల కీర్తి చౌదరి ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని.. ఆయన క్యాంపు కార్యాలయంలో నూతన సర్పంచ్ నల్లమల్ల కీర్తి చౌదరి, వార్డు మెంబర్ గోవింద నాగమని మర్యాదపూర్వకంగా కలిశారు. కాగా రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సర్పంచ్?గా ఏకగ్రీవంగా ఎన్నికైనా నల్లమల్ల కీర్తి చౌదరిని అభినందించారు. ప్రభుత్వంతో కలిసి పనిచేసే ప్రజా సేవకులకు నేడు ఏకగ్రీవాలు కావడం ఆనందదాయకం అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసి అభివృద్ధి కి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లమల్ల ప్రతాప్, నల్లమల్ల నిరుణ్ కుమార్, చింతలపూడి రామారావు, బెల్లం శ్రీధర్, బెల్లం రమేష్ ( రాము ),అత్తిమల్ల లక్ష్మీనారాయణ, గోవింద వెంకట నారాయణ, మేడ ఉపేందర్ పాల్గొన్నారు

## గుర్తు తెలియని వ్యక్తి మృత దేహాన్ని ప్రభుత్వ మార్చురీకి తరలించిన అన్నం సేవా ఫౌండేషన్



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

ఖమ్మం రైల్వే పోలీస్ పరిధిలోని ఖమ్మం నుండి పందిళ్ళపల్లి వెళ్లే డౌన్లైన్లో ఎస్ఆర్ హెూమ్స్ దగ్గర 50 సంవత్సరాలలోపు గుర్తుతెలియని మగ వ్యక్తి రైలు పట్టాల వద్ద రైలు ఢీకొని తల చిత్రమై గుర్తుపట్టలేనంత విధంగా ఉన్నది.మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు.గళ్ళ లుంగి కండువా మృతుడి వద్ద మూడు గిన్నెల స్టీల్ క్యారేజీలో అన్నం ఉన్నది .ఇట్టి సమాచారాన్ని మృతదేహం తరలింపు కొరకు ఖమ్మం జిఆర్పి పోలీసులు ఖమ్మం నగరానికి చెందిన అన్నం ఫౌండేషన్ కి సమాచారం ఇవ్వగా మృతదేహాను వద్దకు చేరుకున్న అన్నం ఫౌండేషన్ రైల్వే పోలీసుల సమక్షంలో మృతదేహాన్ని రైలు పట్టాల నుండి కర్ర కట్టుకొని అన్నం ఫౌండేషన్ అంబులెన్స్ ద్వారా ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించి భద్రపరచడం జరిగినది. ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో రైల్వే హెడ్ కానిస్టేబుల్ కర్రీ శ్రీనివాసరావు ఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## తీగల వంతెన పనులు వెంటనే పూర్తి చేయాలి: ఆర్జేసి కృష్ణ



ఖమ్మం (సూర్య బ్యూరో):

నగరంలోని త్రీటౌన్ ప్రాంతంలో గల కాల్వ ఒడ్డు మున్నేరు పై నిర్మిస్తున్న తీగల వంతెన పనులు వెంటనే పూర్తి చేయాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండాల (ఆర్జేసీ)కృష్ణ డిమాండ్ చేశారు.పార్టీ త్రీ టౌన్ నాయకుల సమావేశం బుదవారం స్థానికంగా జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరు అయిన వంతెన నిర్మాణం నేటికీ పూర్తి కాకపోవడం శోచనీయం అన్నారు.దీని వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వంతెన పూర్తి కాకపోవడంవల్ల బ్రిడ్జి పై రాకపోకలు సాగక వాహన చోదకులు చుట్టూ తిరిగి కరుణగిరి బ్రిడ్జి మీదుగా రాకపోకలు సాగించాల్సి వస్తుందని తెలిపారు.దీంతో కరుణగిరి బ్రిడ్జి పై ట్రాఫిక్ జామ్ అయ్యి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు.అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు ప్రాణాలు కోల్పోవలసి వస్తుందని మండిపడ్డారు.అదేవిధంగా వరదలు తగ్గినా నేటికీ చెప్టా ను నిర్మించక పోవడం లోనే అధికారుల పనితీరు స్పష్టం అవుతుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.వెంటనే మున్నేరు పై ప్రత్యామ్నాయ మైన చెప్టా ను నిర్మించాలని డిమాండ్ చేశారు.లేనియెడల త్రీ టౌన్ బిఆర్ ఎస్ ఆద్వర్యంలో ప్రజలను సమీకరించి ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో 36వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రాంమోహన్ రావు,పార్టీ నాయకులు కనకం భద్రయ్య, రుద్రగాని ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు

## కాంపెల్లిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – మండలంలో రెండవ విడత డిసెంబర్ 14వ తేదీన జరిగిన పంచాయతీ ఎన్నికలలో పాల్వంచ మండలంలోని సత్యనారాయణపురం గ్రామ పంచాయతీలో గెలుపొందిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ జర్పుల సంధ్య, ఉప సర్పంచ్ వేముల నరేష్, వార్డు మెంబర్లు పసల దుర్గ, పసల భాస్కర్, అన్నం మంజుల బుధవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ ను మర్యాద పూర్వకంగా కలిసి ఎన్నికలలో వారి గెలుపుకు కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారితో కాంపెల్లి కనకేష్ పటేల్ మాట్లాడుతూ ఈ పంచాయతీ ఎన్నికలలో సత్యనారాయణపురం గ్రామ పంచాయతీలో సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు ముగ్గురు వార్డు మెంబర్లు బిఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచి బిఆర్ఎస్ పార్టీ ఉనికిని చాటారని, భవిష్యత్తులో జరగబోయే ప్రతి ఎన్నికలలో ఈ గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు ఎక్కువ శాతం ఓట్లు వచ్చేలా కృషి చేయాలని, సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు అందరూ గ్రామ అభివృద్ధికి కలిసి కట్టుగా కృషి చేయాలని, గ్రామంలోని సమస్యలను ఏ పార్టీకి చెందిన వారు తెలియజేసిన వాటి పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని, బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, గెలిచిన వారందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ జర్పుల సంధ్య, ఉప సర్పంచ్ వేముల నరేష్ లు మాట్లాడుతూ తాము గెలవడానికి బిఆర్ఎస్ పార్టీ పూర్తి సహాయ సహకారాలు అందించిందని, పార్టీ సహాయ సహకారాల వల్లనే తాము సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్ పదవులను కైవసం చేసుకున్నామని, తాము ఎల్లప్పుడూ బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతూ తమ గ్రామ పంచాయతీలోని పలు సమస్యలను రాజకీయాలకు అతీతంగా పరిష్కరిస్తామని, తమ గెలుపుకు సహకరించిన మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ బాధ్యులు వనమా వెంకటేశ్వరరావు , వనమా రాఘవేంద్రరావు , పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ కి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నం ప్రభాకర్, వేముల ఐలయ్య, తోటలోహి సాయి, సత్యనారాయణపురం గ్రామస్తులు పాల్గొన్నారు.

## టేకులపల్లి మండలంలో కాంగ్రెస్ దే పై "చేయి"

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – మూడో విడత పంచాయతీ ఎన్నికల్లో టేకులపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక పంచాయతీలు గెలిచి ముందంజలో ఉంది. కాంగ్రెస్ నుంచి 22 పంచాయతీలు, బీఆర్ ఎస్ నుంచి 9 పంచాయతీలు, స్వతంత్రులు 5 పంచాయతీలు గెలిచారు. మండలంలో బుధవారం జరిగిన ఎన్నికల్లో పోటాపోటీగా ప్రచారం నిర్వహించి ఫలితాల కోసం ఎదురు చూసి రాత్రి వరకు ఫలితాలు వస్తూనే ఉన్నాయి. కాంగ్రెస్ గెలిచిన పంచాయతీలు ఇలా ఉన్నాయి. రోళ్లపాడులో కోడెం రాఘవమ్మ, కొత్తతండా (జి) మాలోత్ తారాచంద్, కుంటల్లా మోకాళ్ళ రమాదేవి, మెళ్లమడుగు ఇర్పా విజయ, కోయగూడెం కోరం సుభాష్ చంద్ర బోస్, కిష్టారం రామకృష్ణ, మొక్కంపాడు బానోత్ సురేష్, మద్రాస్ తండా బానోత్ గాంగ్లి, బోడు పోడెం స్వరూప, చింతలంక కంగల లక్ష్మి, ముత్యాలంపాడు క్రాస్ రోడ్ బానోత్ పూలబంతి, తొమ్మిదో మైల్ తండా బానోత్ పూర్ణ, బేతంపూడి ఊకె సునీత, లచ్చగూడెం ఎదల్లపల్లి వెంకటేశ్వర్లు, చింతోనిచెలక మెట్ల తులిశమ్మ, ప్రేగాళ్లపాడు కోరం హనుమంతు, ఎర్రాయిగూడెం ఊకె రమేష్, పెట్రాంచెలక ఈసం రాజేశ్వరి, తడికలపూడి బానోత్ శంకర్ నాయక్, గంగారం ఇర్ప రుక్మిణి, కొప్పురాయి చింత కళ్యాణ్, కొత్తతండా (పీ) అజ్మీర అరుణ గెలుపొందారు.బీఆర్ ఎస్ అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి.. టేకులపల్లి బోడ బాలు, సుక్కాలబోడు బానోత్ రామ, బర్లగూడెం కుంజ సుగుణ, రామచంద్రునిపేట వాసం సువర్ణ, రాంపురం బర్మావత్ శివ, బద్దుతండా బానోత్ నరేష్, గోల్యాతండా లకావత్ నాక, గొల్లపల్లి కోరం సుజాత సులానగర్ గుగులోత్ లక్ష్మానాయక్ గెలుపొందారు. ఇండిపెండెంట్లుగా గెలిచిన వారు.. దాసుతండా భూక్యా చందర్ సింగ్, తావుర్యతండా తేజావత్ అను, బిల్లుడుతండా భూక్యా లక్ష్మి, చంద్రుతండా బానోత్ సంతోష, శంభునిగూడెం భట్టు శివలు గెలుపొందారు.

## మండలంలో పట్టు నిలుపుకున్న కోనేరు

### కాంగ్రెస్ ఖాతాలో నాలుగు గ్రామ పంచాయతీలు

### సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ శ్రేణులు

లక్ష్మీదేవి పల్లి,సూర్య (మేజర్ న్యూస్) – మూడో విడత జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు( చిన్ని) ఏనలేని కృషి చేయడంతో ఈ ఎన్నికల్లో కూడా ఆయన తన పట్టు నిలుపుకున్నారు. మూడో విడత జరిగిన గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో లక్ష్మీదేవిపల్లి మండలంలో 31 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరుగగా 13 గ్రామపంచాయతీల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. ఈ క్రమంలోనే ఉమ్మడి లక్ష్మీదేవి పల్లి గ్రామపంచాయతీలో ని నాలుగు గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపు కోసం కోనేరు చిన్ని ఎనలేని కృషి చేశారు. ఆయన చేసిన కృషి ఫలితంగానే శ్రీనగర్, సంజయ్ నగర్, ప్రశాంతి నగర్, లక్ష్మీదేవి పల్లి గ్రామపంచాయతీలో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం జరిగింది. మూడో విడత జరిగిన ఎన్నికల సందర్భంగా ఆయా గ్రామపంచాయతీలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. కోనేరు చిన్ని తో పాటు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని అభ్యర్థుల విజయం కోసం కృషి చేశారు. ఎట్టకేలకు మూడో విడత జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కోనేరు చిన్ని తన పట్టును నిలుపుకున్నారు. గ్రామపంచాయతీలో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించడంతో ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాల నిర్వహించుకున్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న దివ్యాంగులు



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – ఆళ్లపల్లి మండల పరిధిలోని మర్కోడు గ్రామంలో 100కు 90శాతం 100 సంవత్సరాలు పైబడిన వారు అనారోగ్యంతో బాధపడుతున్న రోగస్తులు, దివ్యాంగులు వీల్ చైర్ లో వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## సింగరేణి సంస్థ పరిరక్షణకు ఐక్య పోరాటాలకు సిద్ధంగా ఉండాలి

### బొగ్గు బ్లాక్ ల ప్రైవేటీకరణను సహించేది లేదు

### సింగరేణికి మాత్రమే బొగ్గు గనులను కేటాయించాలి

### రౌండ్ టేబుల సమావేశంలో కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు హెచ్చరిక



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)– ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి బొగ్గు గనులను ప్రైవేటు వ్యక్తులకు, సంస్థలకు కేటాయించేందుకు చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకుంటామని సింగరేణి లోని జాతీయ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు హెచ్చరించారు. బుధవారం కొత్తగూడెం శేషగిరిభవన్ లో నిర్వహించిన సింగరేణి పరిరక్షణకై జాతీయ సంఘాల అఖిలపక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. జాతీయ సంఘాల అఖిలపక్షం అత్యవసర సమావేశం నిర్వహించి సింగరేణి పరిరక్షణకై భవిష్యత్తు కార్యాచరణకై చర్చించడం జరిగింది. అన్ని ప్రజా,కార్మిక సంఘాలను, రాజకీయ పార్టీలను,కోల్ బెల్ట్ శాసనసభ్యుల తో కలిసి పోరాటాలు, ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. మణుగూరు లోని పికె ఓసి డీప్ సైడ్ ఎక్స్టెన్షన్ బొగ్గు బ్లాకును ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తే బొగ్గు గనులను ను బంద్ చేపిస్తాం స్పష్టం చేశారు.దాన్ని సింగరేణికే బొగ్గు గనులను కేటాయించాలని ఈ సమావేశం డిమాండ్ చేసింది. ప్రైవేటు బొగ్గు బ్లాక్ టెండర్ వచ్చినా అడ్డుకుంటాం హెచ్చరించింది.యాజమాన్యం గుర్తించిన బొగ్గు బ్లాక్ లను సింగరేణి కి ఇవ్వకుండా టెండర్ ప్రక్రియ ద్వారా ప్రైవేటు సంస్థలకు ఇస్తే బొగ్గు తవ్వకాలను అడ్డుకుంటాంఅని అఖిలపక్షం నాయకులు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాక్ లను సింగరేణికి ఇవ్వకుండా టెండర్ ప్రక్రియ ద్వారా ఆదాని గ్రూప్, ఏ.ఎం.ఆర్, మెగా క్రిషా రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వంకు చెందిన జెన్ కో, సంస్థలు టెండర్ లో పాల్గొనేందుకు ప్రయత్నం చేస్తే సహించబోమని జాతీయ సంఘాల నాయకులు స్పష్టం చేశారు.సింగరేణి బొగ్గు బ్లాక్స్ ప్రైవేటు కు వెళితే మణుగూరు, సింగరేణి మనుగడ కుంటుపడుతుందని ఈ సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. అంతేగాక కార్మికులు, అధికారులు భవిష్యత్తు అంధకారంలోకి వెళు తుందన్నారు. సింగరేణికి చెందిన బొగ్గు గనులు దక్కాలంటే కోల్ బెల్ట్ ఎమ్మెల్యే లు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పై ఒత్తిడి చేయాలని కోరారు.అదేవిధంగా సింగరేణి లో ఉన్న అన్ని కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలు సింగరేణి పరిరక్షణ సమితి పేరుతో విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం అన్ని రాజకీయ పార్టీలు, యూనియన్ లు చేసిన పోరాటాలను స్ఫూర్తి తో సింగరేణి లో ఉద్యమాలు చేయడం వల్ల సింగరేణి మనుగడ కొనసాగుతుంది అని అన్నారు,సింగరేణి పరిరక్షణకై అన్ని రాజకీయ పార్టీలను,ప్రజా,కార్మిక సంఘాలను కలుపుకొని సకలజనుల సమ్మెకు పిలుపునిస్తాం సింగరేణి జాతీయ సంఘాల అఖిలపక్షం నాయకులు తెలిపారు,డిసెంబర్ 19న గోదావరిఖని భాస్కర్ భవన్ లో అన్ని రాజకీయ, ప్రజా, జాతీయ, కార్మిక సంఘాలతో సమావేశమై భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని పేర్కొంది.ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య,కొరిమి రాజకుమార్, వంగ వెంకట్, రాంగోపాల్, రమణమూర్తి, వీరస్వామి, లక్ష్మీనారాయణ, సందబోయిన శ్రీనివాస్,బండారి మల్లయ్య,మండల రాజేశ్వరరావు,నితిన్ కుమార్ ఐ ఎన్ టీ యు సి నాయకులు త్యాగరాజన్, అల్బర్ట్, పితంబరం, శ్రీనివాస్, చిన్ని, టిబిజికేఎస్ నాయకులు కాపుకృష్ణ, కుసన వీరభద్రం, నాగెల్లి వెంకటేశ్వర్లు, తుమ్మ శ్రీను, వశికర్ల కిరణ్, సిఐటియు నాయకులు, మంద నర్సింహారావు,రాజారావు, సురం ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో వెల్ బేబీ షో కార్యక్రమం




కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణి దినోత్సవ వేడుకలు-2025లో భాగంగా ఉద్యోగుల పిల్లలకు వెల్ బేబీ షో కార్యక్రమము ఈనెల 18వ తేదీన రుద్రంపూర్ డిస్పెన్సరి లో కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో నిర్వహించ కోబడుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా సేవా అధ్యక్షురాలు జి మధురవాణి హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు పత్రికా ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమములో పాల్గొనేందుకు ఆసక్తి గల పిల్లలు ఉన్న ఉద్యోగులు వారి వివరములు, పిల్లల జన్మదిన ధృవీకరణ పత్రము, టీకా నమోదు సమాచారముతో గురువారం రుద్రంపూర్ డిస్పెన్సరికి తీసుకొని రావాలని తెలిపారు.వెల్ బేబీ షో కార్యక్రమములో గెలుపొందిన వారికి ఈ క్రింద తెలిపిన కేటగిరీలలో బహుమతులు ఈనెల 23 న ప్రగతివనం, రుద్రంపూర్ లో నిర్వహించకోనే సింగరేణి దినోత్సవము వేడుకలలో బహూకరించడం జరుగుతుందని పేర్కొన్నారు.బేబీ కింగ్, బేబీ క్వీన్,ప్రిన్స్ %-% 1, ప్రిన్స్ %-% 2, ప్రిన్సెస్ %-% 1, ప్రిన్సెస్ %-% 2,గా బహుమతులు ఇవ్వడం జరుగుతుందని వివరించారు. ఆసక్తి గల పిల్లలు ఉన్న ఉద్యోగులు ఈ కార్యక్రమాన్నికి హాజరవ్వాలని తెలియజేశారు. అలాగే వెల్ బేబీ షో కార్యక్రమములో పాల్గొనే పిల్లల వయస్సు 1 సంఎం నుండి 5సంవత్సరాల లోపు ఉన్నవారు అర్హులని ఈ సందర్భంగా తెలియజేశారు.